




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 4 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 289 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తొలి రోజు 23 వికెట్ల పతనం

### 36 పరుగుల ఆధిక్యంలో భారత్




● 2లో

## తెలంగాణలో అమర్ రాజా

# భారీ పెట్టుబడులు

### ఈవీ, న్యూ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు

### సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ ఛైర్మన్ గల్లా జయదేవ్ చర్చలు

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)**
తెలంగాణలో పెట్టుబడులపై సీఎం రేవంత్ రెడ్డితో అమర రాజా కంపెనీ ఎండీ, గల్లా జయదేవ్ సమావేశమయ్యారు.తెలంగాణలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించి గిగా ప్రాజెక్టును అమర రాజా కంపెనీ నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం (జనవర్ 3) సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి,ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో గల్ల జయదేశ్ చర్చించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. తెలంగాణలో

➤ మిగతా 2లో..



## అన్న జగన్‌కు షర్మిల

# పెండ్లి పిలుపు

### ఆహ్వాన పత్రిక అందజేత



తాడేపల్లిలో సీఎం జగన్ నివాసానికి వెళ్లిన ఆయన సోదరి షర్మిల తన కుమారుడు రాజారెడ్డి వివాహానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అన్న జగన్‌ను, ఒదిన వైఎస్ భారతిని కుటుంబ సమేతంగా కలిశారు. తన కుమారుడు రాజారెడ్డి, అట్లూరి ప్రియకు ఫిబ్రవరి 17న వివాహం ఫిక్స్ అయిందని కుటుంబ సమేతంగా హాజరుకావాలని జగన్‌ను ఆహ్వానించారు. అలాగే ఈ నెల 18న జరిగే ఎంగేజ్‌మెంట్ కార్యక్రమానికి సైతం రావాలని షర్మిల కోరారు.కాగా, అంతకుముందు షర్మిల స్పెషల్ ఫ్లైటులో కడప నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు వెళ్లారు. అక్కడ

➤ మిగతా 2లో..

## ఇరాన్‌లో భారీ

# పేలుళ్లు

### 104 మంది దుర్మరణం



● 2లో

## నాలుగు నెలలకోసారి..

# ప్రజాపాలన సదస్సులు


### సీఎస్ శాంతికుమారి



**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)**
ప్రజాపాలన సదస్సులు ముగియగానే దరఖాస్తుల్లోని డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టి.. ఈనెల 17 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ప్రజాపాలన కార్యక్రమంపై కలెక్టర్లతో సీఎస్ శాంతి కుమారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 6 నుంచి 17 లోపు అన్ని దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు. మండల కేంద్రాల్లోనూ దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలన్నారు. డేటా ఎంట్రీపై రాష్ట్ర స్థాయి సిబ్బందికి ఈనెల 4న, జిల్లా స్థాయి సిబ్బందికి ఈనెల 5న శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆధార్, తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా లబ్ధిదారుల డేటా నమోదు చేయాలని ఆదేశించారు. ఇకపై నాలుగు నెలలకోసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున.. ఇప్పుడు దరఖాస్తు చేయని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## 511కి పెరిగిన

# జేఎన్.1 కేసులు



**న్యూఢిల్లీ , జనవరి 3**
దేశ వ్యాప్తంగా కరోనా , జేఎన్.1 సబ్ వేరియంట్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. పలు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 511 కేసులు వెలుగుచూశాయని అధికార వర్గాలు వెల్లడించాయి.కొవిడ్ 'జేఎన్.1' ఉపరకం కేసులు ఇప్పటివరకు పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో బయటపడ్డాయి. అత్యధికంగా కర్ణాటక (199), కేరళ (148), గోవా (47), గుజరాత్ (36), మహారాష్ట్ర (32), తమిళనాడు (26), దిల్లీ (15), రాజస్థాన్ (నాలుగు), తెలంగాణ (2), ఒడిశా (1),

మిగతా 2 లో..

## తెలంగాణలో 26 మంది

# ఐఏఎస్‌లు బదిలీ..

● 2లో

## 12 నుంచి విద్యా సంస్థలకు సంక్రాంతి

# హాలీడేస్..



● 2లో

## 'బంజారా చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)**
ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: లిఖిత చరిత్ర లేని బంజారా గిరిజన తెగ ఘనమైన చరిత్రను పుస్తకరూపంలో సమాజానికి అందించడం అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిట తెలుగు విభాగం ప్రొఫెసర్ సూర్యాధనంజయ్, మాజీ సీటీవో డాక్టర్ ధనంజయ్‌నాయక్ సంయుక్తంగా రచించిన 'బంజారా చరిత్ర' పుస్తకాన్ని ముఖ్యమంత్రి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం రచయితలు మొదటి ప్రతిని రేవంత్‌రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బంజారాల చరిత్ర ఎంతో గొప్పదని అన్నారు. బంజారాల చరిత్రను గ్రంథస్తం చేసేందుకు విశేష కృషి చేసిన రచయితలను అభినందించారు. అనంతరం రచయితలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరింపజేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేసి, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## తెలంగాణ హక్కుల గురించి మాట్లాడటం

# భాజపా, కాంగ్రెస్ వల్ల కాదు

**హైదరాబాద్, జనవరి 3 అక్షరం న్యూస్)**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై నేతలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రధానంగా చర్చించిన అంశం ఏంటంటే.. బీఆర్ఎస్ నాయకులను పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎందుకు గెలిపించాలి? ఏ కారణం చేత ఓటు వేయాలి ? బీఆర్ఎస్ ఎంపీలను ఎందుకు గెలిపించాలంటే.. తెలంగాణ బలం.. తెలంగాణ గళం.. తెలంగాణ దళం పార్లమెంట్‌లో ఉండాలి అంటే.. తెలంగాణ అన్న మాట ధైర్యంగా ఉచ్చరించబడాలంటే..

మిగతా 2 లో..



## తొలి రోజు 23 వికెట్ల పతనం

కేప్‌టౌన్‌లో భారత్, దక్షిణాఫ్రికాల మధ్య రెండో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. సిరీస్ డిసైడర్ అయిన ఈ టెస్టులో ఇరుజట్ల బౌలర్ల విజృంభణతో ఒక్క రోజే 23 వికెట్లు పడ్డాయి. తొలి ఇన్నింగ్స్‌లో ప్రొటీస్ జట్టును 55 రన్స్‌కే పరిమితం చేసిన భారత బౌలర్లు రెండో ఇన్నింగ్స్‌లోనూ జోరు కొనసాగించారు. దాంతో, తొలి రోజు ఆట ముగిసే సరికి సఫారీ జట్టు 3 వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసింది. భారత్ కంటే దక్షిణాఫ్రికా 36 పరుగులు వెనుకబడి ఉంది.

రెండో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించిన సఫారీలకు ముకేశ్ షాక్ ఇచ్చాడు. డీన్ ఎల్గర్(12)ను, అనంతరం టోనీ డి జోర్జి(1) పెవిలియన్ పంపాడు. కాసేపటికే బుమ్రా బౌన్సర్‌తో స్టబ్స్(0)ను వెనక్కి పంపడంతో ఎల్గర్ సేన 45 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కానీ ఓపెనర్ మర్క్‌రమ్(36 నాటౌట్), బెడింగ్‌హమ్(7 నాటౌట్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు.

తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు ఆలౌటయ్యింది. రబడ, ఎంగిడి ధాటికి 153 పరుగులకే కుప్పకూలింది. తొలుత దక్షిణాఫ్రికాను 55 పరుగులకే ఆలౌట్ చేసిన భారత్.. అనంతరం రబడ, బర్గర్ దెబ్బకు కీలక వికెట్లు కోల్పోయింది. భారత జట్టులో మాజీ సారథి విరాట్ కోహ్లీ(46) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఎంగిడి ఒకే ఓవర్లో కేఎల్ రాహుల్(8), జడేజా(0), బుమ్రా(0)లను వెనక్కి పంపి భారత్‌ను కష్టాల్లోకి నెట్టాడు. అనతంరం రబడా బౌలింగ్‌లో సిరాజ్ రనౌట్‌గా వెనుదిరగగా.. ప్రసిద్ కృష్ణ(0) క్యాచ్ ఇచ్చాడు. దాంతో టీమిండియా 153 పరుగులకే పరిమితమైంది. దాంతో, 98 పరుగుల ఆధిక్యం లభించింది.

# తెలంగాణలో అమర్ రాజా భారీ పెట్టుబడులు

ఆ కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్ డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ , ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్ ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అమర రాజా కంపెనీ ప్రాజెక్టు వేగంగా జరిగేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు ఎండీ గల్లా జయదేవ్ సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ ప్రాజెక్టును విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. న్యూ ఎనర్జీ, లిథియం అయాన్ బ్యాటరీ , ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో పాటు వివిధ రంగాలలో తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధతను వ్యక్త పరిచారు.

సీఎం రేవంత్ రెడ్డి కంపెనీ చైర్మన్ గల్లా జయదేవ్ తో చర్చలు
4,500 మందికి ఉద్యోగాలు దక్కే చాన్స్

తెలంగాణలో అమర్?రాజా సంస్థ భారీ పెట్టుబడులు పెట్టనుంది.

అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. మొత్తం రూ.9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదాపు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై సెక్రటేరియట్?లో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగినంత సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు.

అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ, ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్‌ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్ కెమిస్ట్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

### తెలంగాణలో 26 మంది

## ఐఏఎస్‌లు బదిలీ..

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో 26 మంది ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. పలువురు అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా మహేశ్ దత్ ఎక్కాను నియమించింది. ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా అహ్మద్ నదీమ్, సాగునీటి శాఖ క్యాదర్శిగా రాహుల్ బొజ్జా బదిలీ చేసింది. మొన్నటి వరకు సీఎంఓ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్‌ను ఫైనాన్స్ కమిషన్ సభ్య కార్యదర్శిగా నియమించింది.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ బాధ్యతలను డీ దివ్యకు అప్పగించింది. నల్గొండ కలెక్టర్‌గా హరిచందన దాసరిని బదిలీ చేసింది. వెయిటింగ్‌లో ఉన్న భారతీ హొలికెరికి ఆర్కియాలజీ బాధ్యతలను అప్పగించింది. రంగారెడ్డి కలెక్టర్‌గా కే శశాంక, మహబూబాబాద్ కలెక్టర్‌గా అద్వైత్ కుమార్‌ను బదిలీ చేసింది. టీఎస్ డైరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఫెడరేషన్ ఎండీగా చిట్టెం లక్ష్మి, కార్మికశాఖ డైరెక్టర్‌గా క్రిష్ణ ఆదిత్య, మైనారిటీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ఆయేషా మస్రత్ ఖానమ్‌ను నియమించింది.

సీఎంవో కార్యాలయ జాయింట్ సెక్రెటరీగా సంగీత సత్యనారాయణ, సంగారెడ్డి కలెక్టర్‌గా వల్లూరి క్రాంతి, జోగులాంబ కలెక్టర్‌గా బీఎం సంతోష్, హైదరాబాద్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్‌గా కధీరవన్, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా బీ వెంకటేశం, పీసీబీ సభ్య కార్యదర్శిగా జ్యోతి బుద్ధా ప్రకాశ్, ఆయూష్ డైరెక్టర్‌గా ఎం ప్రశాంతి, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ ముఖ్య కార్యదర్శిగా డీ కృష్ణ భాస్కర్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీగా ఆర్‌వీ కర్ణన్, జీఏడీ కార్యదర్శిగా రఘునందన్‌రావు, పంచాయతీ కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియాను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### తెలంగాణ హక్కుల గురించి మాట్లాడటం

# భాజపా, కాంగ్రెస్ వల్ల కాదు

తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీలేకుండా కొట్లాడాలంటే.. తెలంగాణ ప్రయోజనాల కోసం పేగులు తెగేదాక అవసరమైతే నిలబడాలి.. కలబడాలంటే కేంద్ర ప్రభుత్వంతో అది సాధ్యమయ్యేది బీఆర్ఎస్‌కే మాత్రమే. కాంగ్రెస్, బీజేపీతో ఎంత మాత్రం కాదు. తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష బీఆర్ఎస్' అన్నారు.

తెలంగాణ ప్రయోజనాలకు ఏకైక ప్రతినిధి బీఆర్ఎస్

'తెలంగాణ ప్రయోజనాలకు ఏకైక ప్రతినిధి బీఆర్ఎస్. తెలంగాణ ప్రయోజనాలకు ఏకైక ప్రతినిధి బీఆర్ఎస్.. ఈ విషయంలో ఎవరికీ రెండో అభిప్రాయం ఉండాల్సిన అవసరం లేదు. గత పదేళ్ల కార్యాచరణ చూస్తే పార్లమెంట్ చూస్తే తెలంగాణ అనే మాట ప్రతి సమయంలో ప్రతిధ్వనించిందంటే.. దానికి బీఆర్ఎస్ ఎంపీలు. ఢిల్లీలో వాయిస్ అంటే బీఆర్ఎస్ అనే మాట అందరికీ తెలుసు. కాంగ్రెస్, బీజేపీ కానీ అన్ని రాష్ట్రాల్లో ఇదో రాష్ట్రంగా చూస్తాయి. కానీ, మాకు ఏపీ సెంటర్. మేం కూడా ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని ఆకాంక్ష ఉన్నప్పటికీ మాకు ప్రధాన కేంద్రం హైదరాబాద్, తెలంగాణ. మా ప్రధాన ఎజెండానే తెలంగాణ కాబట్టి.. తెలంగాణ కోసం.. సమస్యలు, హక్కులు, వాటాల కోసం ప్రత్యేకంగా పోరాడగలిగేది.. బలంగా కృషి చేయగలిగేది బీఆర్ఎస్ మాత్రమే. అందుకే అంటున్న తెలంగాణ బలం, గళం, దళం బీఆర్ఎస్. అందుకే పార్లమెంట్‌లో ప్రశ్నించాలన్నా.. ఏ అంశంపై లేవనెత్తాలన్నా కేవలం అది చేయగలిగేది.. పోరాడగలిగేది బీఆర్ఎస్ మాత్రమే అనే మాటను రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా'నన్నారు.

ప్రతి పార్టీకి ఓ ప్రత్యేకమైన అస్థిత్వం..

'ప్రతి రాష్ట్రానికి భారతదశంలో' ఓ ప్రత్యకమైన రాజకియ అస్థిత్వం ఉంటుంద. ప్రతి పార్టక ఓ ప్రత్యకమైన అస్థిత్వం ఉంటుంది. ఆ రాష్ట్రానికి గుర్తింపును.. గౌరవాన్ని తెచ్చే లీడర్ ప్రతి రాష్ట్రానికి ఉంటారు. సొంత బలంతో, గట్టి గళంతో మాట్లాడే సత్తా ఉన్న నాయకులు భారతదేశంలో ప్రతి రాష్ట్రంలో ఉన్నారు. అలా ఉన్నప్పుడే ఆ రాష్ట్రానికి విలువ ఉంటుంది. బెంగాల్‌లో అనగానే గుర్తించేది మమతా బెనర్జీ. తమిళనాడు అనగానే గుర్తుకు వచ్చేది డీఎంకే స్టాలిన్.. లేదంటే అన్నా డీఎంకే పార్టీ గుర్తుకు వస్తుంది. ఏపీ అంటే గుర్తుకు వచ్చేది జగన్.. చంద్రబాబు నాయుడు. అక్కడ రెండు పార్టీలదే అక్కడ ప్రభావం ఉన్నది. ఒడిశా అనగానే గుర్తుకు వచ్చేది నవీన్ పట్నాయక్. బీహార్ అంటే గుర్తుకు వచ్చేది నితీశ్ కుమార్, తేజస్వీ యాదవ్, మహారాష్ట్ర అనగానే గుర్తుకు వచ్చేది శరద్ పవార్, ఉద్దవ్ ఠాక్రే. తెలంగాణ అంటే గుర్తుకు వచ్చేది భారతదేశమంతా వెంటనే స్ఫురించే పేరు, గుర్తుకు వచ్చే రూపం కేసీఆర్, బీఆర్ఎస్' అని తెలిపారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ వచ్చింది..

'ఎవరు ఎన్ని చెప్పినా.. ఎన్ని మాట్లాడినా నిర్వివాదమైన అంశం.. ఇందులో రెండో ఆలోచనకు ఆస్కారం లేదు. పవర్‌ఫుల్ నేతలతో ఆయా రాష్ట్రాలకు ఒక గుర్తింపు, గౌరవం వచ్చింది. కేసీఆర్‌తో తెలంగాణ అనే రాష్ట్రం వచ్చింది.. ఆ రాష్ట్రానికి అస్థిత్వం వచ్చింది. తెలంగాణ అనే పదానికి పర్యాయపదంగా కేసీఆర్ మారారంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ కోసం 32 రాజకీయ పార్టీలను ఒప్పించినా.. పార్లమెంట్‌లో ఫోర్త్‌స్థాయి ఎంప్లాయ్ నుంచి ప్రధానిమంత్రి దాకా అందరినీ కలిశారు. ఆయనను చూడగానే తెలంగాణ గుర్తుకు వస్తుందనే విధంగా కేసీఆర్ ఎక్కని కడప లేదు.. మొక్కని బండ లేదు అన్నట్లు ఆ నాడు విస్తృతంగా ఢిల్లీలో ఆ రోజు చేసిన ప్రయత్నం వల్లే రాష్ట్రం సాకారమైన విషయాన్ని గుర్తు చేస్తున్నా'నన్నారు.

# పట్టు కోల్పోతున్నామనే భయంతోనే ఓవైసీ వ్యాఖ్యలు.. బండి సంజయ్

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)**

అయోధ్యలో ఈనెల 22న అంగరంగ వైభవంగా జరగబోయే రామ మందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వివాదం చేసి రాజకీయ లబ్ది పొందాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. అందులో భాగంగానే 500 ఏళ్లపాటు ఖురాన్ చదివిన ప్రదేశం మనకు కాకుండా పోతుంటే మీ గుండెల్లో బాధ లేదా ? అంటూ ముస్లిం యువతను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. పట్టు కోల్పోతున్నామనే భయంతోనే ఓవైసీ ఈ వ్యాఖ్యలు చేశారన్నారు.

శ్రీరామ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన రాముడి అక్షింతలను ఈరోజు ఉదయం కరీంనగర్ లోని చైతన్యపురిలో ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి ఇండ్లకు వెళ్లి స్వయంగా శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ%ా% రాజకీయాలకు అతీతంగా ఈనెల 22న అయోధ్యలో జరిగే దివ్యమైన, భవ్యమైన రామమందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించడంతో పాటు ఆరోజు సాయంత్రం ప్రతి హిందువు తమ తమ ఇండ్లల్లో దీపాలు వెలిగించాలని కోరారు.

ఈ సందర్భంగా అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "దేశవ్యాప్తంగా ముస్లిం మత పెద్దలు సైతం రామమందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించిన దాఖలాల్లేవు. రాజకీయాలకు అతీతంగా రామమందిర నిర్మాణం కోసం దేశంలోని ప్రతి ఒక్క హిందువు తమ వంతు సాయం చేసి అద్భుతమైన రామమందిరాన్ని నిర్మించుకున్నారన్నారు. ఈనెల 22న జరగబోయే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. దీనిని జీర్ణించుకోలేని ఓవైసీ ఈ కార్యక్రమాన్ని వివాదాస్పదం చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

## ఆటోడ్రైవర్ల భిక్షాటన

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)**

: రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవ ర్లు బుధవారం భిక్షాటన చేపట్టారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉ చిత ప్రయాణం కల్పించడంతో తమ బతుకులు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. 'మా బతుకులు రోడ్డున పడ్డాయి.. అ క్కా సాయం చేయి.. అమ్మా సాయం చేయి' అంటూ భిక్షమెత్తుతూ నిరసన తెలిపారు. తె లంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ (టీఏటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా భిక్షాటన చేశారు. రోజుకు కనీసం రూ.200 కూడా రావడం లేదని, పిల్ల లు ఫీజులు, ఇంటి కిరాయి, వాహన ఈఎంఐలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తంచేశారు.

తమను వెంటనే ఆదుకోవాలని, ప్రతి నెలా రూ.15 వేల జీవన భృతి అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ నెల 7న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్టు చెప్పారు. టీఏటీయూ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి విభిన్న నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. బుధవారం హైదరాబాద్, నల్లగొండ, కరీంనగర్, వరంగల్, మెదక్, ఖమ్మం జిల్లాల్లో ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. కూడళ్ల వద్ద భిక్షాటన చేశారు. కరీంనగర్ బస్టాండు ఎదుట, తెలంగాణ చౌక్‌లో బాటసారులు, ప్రయాణికుల వద్ద భిక్షాటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కండ్లు తెరిపించి తమ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ చౌక్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి దండాలు పెట్టి వేడుకున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రానికి చెందిన ఆటోవాలాలు ఖమ్మం- ఇల్లందు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఫ్రీ బస్ పథకంపై రాష్ట్రప్రభుత్వం పునరాలోచన చేయాలని వేడుకుంటున్నారు. ఆటోడ్రైవర్లు హనుమకొండ వేయిస్తంభాల దేవాలయ సమీపంలో భిక్షాటనతో నిరసన తెలిపారు. నల్లగొండ జిల్లాలో పలుచోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. నార్కట్‌పల్లిలోని ఆర్టీసీ డిపో ఎదుట రాస్తారోకో చేశారు. నల్లగొండ, మిర్యాలగూడ బస్టాండ్‌లో, ఆలేరులో భిక్షాటన చేసి నిరసన తెలిపారు.

కేటీఆర్, కేకేకు ఆటో డ్రైవర్ల వినతి

రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావుకు ఆటో డ్రైవర్ల అధ్యయన కమిటీ నివేదిక అందించింది. బుధవారం తెలంగాణభవన్‌లో ఆ కమిటీ నేతలు ఎల్ రూప్‌సింగ్, జీ రాంబాబుయాదవ్, వేముల మారయ్య, పీ నారాయణ నివేదిక అందించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఏడు లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని, రాష్ట్రంలోని 33 జిల్లాలు తిరిగి అధ్యయనం చేసి ఈ నివేదిక సమర్పించామని కమిటీ నేత ఎల్ రూప్‌సింగ్ తెలిపారు.

### 12 నుంచి విద్యా సంస్థలకు సంక్రాంతి

# హాలీడేస్..

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)**

జనవరి వచ్చిందంటే చాలు విద్యార్థుల హాలిడేస్ కోసం ఎదురుచూస్తారు. న్యూ ఇయర్, సంక్రాంతి, రిపబ్లిక్ డే ఇలా విద్యార్థులకు మస్త్ సెలవులు వస్తాయి. ఆ సారి తెలంగాణలో సంక్రాంతికి విద్యా సంస్థలకు ఆరు రోజులు సెలవులు రానున్నాయి.జనవరి 12 నుంచి 17 వరకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించింది. మిషనరీ విద్యా సంస్థలకు మినహా అన్ని విద్యాసంస్తలకు ఈ సెలవులు వర్తిస్తాయని పాఠశాల విద్యాడైరెక్టర్ వెల్లడించారు. జనవరి12న ఆప్షనల్ హాలిడే 13 తేదిన రెండోశనివారం హాలిడే. అలాగే 14న భోగి పండుగ,15న సోమవారం సంక్రాంతి సాధారణ హాలిడే ఉంటుంది. అలాగే జనవరి 16న కనుమ హాలిడే ఇచ్చారు. అలాగే జనవరి 25, 26న కూడా హాలిడే గా ప్రకటించారు.

### అన్న జగన్‌కు షర్మిల

# పెండ్లి పిలుపు

నుంచి వాహనంలో తాడేపల్లికి వెళ్లారు. అనంతరం సీఎం జగన్‌ను కలిశారు.

కాగా చాలా రోజులుగా సోదరుడు వైఎస్ జగన్‌ను షర్మిల కలవలేదు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో కూడా విడివిడిగా పాల్గొన్నారు. తెలంగాణలో వైఎస్సార్‌టీపీ స్థాపించినప్పటి నుంచి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో షర్మిల భేటీ కావడం ఇది తొలిసారి. అయితే ఇంటిలో వివాహకార్యక్రమం ఉండటంతో దాని కోసమే జగన్ ను కలిశారని, ఇందులో రాజకీయ అంశాలు ఏవీ లేమని ఆమె అభిమానులు అంటున్నారు.. కాగా, షర్మిలతో పాటు వైసిపిని వీడిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కూడా జగన్ నివాసానికి వెళ్లడం విశేషం..

### ఇరాన్‌లో భారీ

# పేలుళ్లు

ఇరాన్‌లో జంట పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనల్లో 104 మంది మృతిగా, 170 మంది తీవ్రంగా గాయడినట్లు ఇరాన్ స్థానిక మీడియా వెల్లడించింది. దివంగత ఇరాన్ జనరల్ ఖాసీం సులేమానీ సమాధి సమీపంలో ఈ పేలుళ్లు జరిగాయి. శ్మశాన వాటికలో పేలుడు జరిగిన చోటుకు కొంతదూరంలో రెండు పరికరాలను గుర్తించారు. వాటి ఆధారంగా ఉగ్రవాదులు రిమోట్ కంట్రోల్‌ను ఉపయోగించి బాంబులను పేల్చారనే ప్రాథమిక అంచనాకు వచ్చారు

అయితే ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌లోని అత్యంత శక్తివంతమైన ఖుద్స్ ఫోర్స్‌కు ఖాసీం సులేమానీ నేతృత్వం వహించేవాడు.ఆయిన 2020లో అమెరికా జరిపిన వైమానికి దాడిలో మరణించారు. నేడు ఖాసీం సులేమానీ జయంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న సమయంలో నిమిషాల వ్యవధిలో వరసగా పేలుళ్లు జరిగాయి. ఖాసీం సులేమానీ జయంతి రోజే సమాధి వద్ద ఈ పేలుళ్లు జరగటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అయితే ఈ పేలుళ్లకు ఉగ్రవాదులే కారణమని కెర్మాన్ ప్రావిన్స్ చెందిన అధికారులు తెలిపారు. మరోవైప మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు

### 511కి పెరిగిన

# జేఎన్.1 కేసులు

హరియాణాలో ఒక కేసు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 602 కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది.అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం.. సెబీ దర్యాప్తులో జోక్యానికి సుప్రీం నిరాకరణకొవిడ్ క్రియాశీల కేసుల సంఖ్య 4,440కు చేరడం కలవరపెడుతోంది. కాగా.. జేఎన్.1ను 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్'గా ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ప్రకటించింది. ఇది వేగంగా వ్యాపిస్తున్నప్పటికీ ముప్పు తక్కువేనని పేర్కొంది. దేశంలో ఉపరకం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. కొవిడ్ నిబంధనలు పాటించాలని ప్రజలకు సూచించింది.

## ఘనంగా సావిత్రి భాయి పూలే 193 జయంతి వేడుకలు



జఫర్ గడ్, జనవరి03, అక్షరంన్యూస్ : సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా అధ్యక్షులు గోపాల్ దాస్ ఉపేందర్ ఆధ్వర్యంలో చదువుల తల్లి స్త్రీ జాతి విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త ,త్యాగశీలి సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోపాల్ దాస్ ఉపేందర్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే త్యాగాలను స్మరించుకుంటూ పురుషులతో సమానంగా స్త్రీలు చదువుకోవాలని అంటరానితనం పోవాలని అందరికి విద్య కావాలని కోరుతూ పాఠశాలలు స్థాపించి స్త్రీలకు చదువు చెప్పటంలో ముందు వరుసలో నిలిచారు.చదువే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని తాను విద్య నేర్చుకొని ఉపాధ్యాయురాలు గా మారి చదువు చెప్పిన మహనీ యురాలు తన భర్త అయినా మాహాత్మా జ్యోతి రావు పూలే తో కలిసి సామాజిక సమానత్వం కోసం పోరాడిన త్యాగశీలి సావిత్రి భాయి పూలే అని అన్నారు.వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయే అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు.అదే విధంగా సావిత్రి భాయి పూలే జన్మదిన రోజు అయినా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.సావిత్రి భాయి పూలే జయంతి వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ ప్రశాంత్,లెక్చరర్ కేమిడి శ్రీశైలం,మేడ మధు , రాష్ట్ర ఉత్తమ రైతు నాగరాజు,మరాటి సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## 8 వరకు టెన్త్ పరీక్ష ఫీజు గడువు

**హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)**



పదోతరగతి పరీక్ష ఫీజు చెల్లింపునకు అధికారులు మరో అవకాశం ఇచ్చారు. రూ.500 ఆలస్య రుసుముతో ఈనెల 8 వరకు గడువు ఇచ్చారు.మార్చి 18నుంచి ఏప్రిల్ 2వరకు జరగనున్న వార్షిక పరీక్షల కోసం ఇప్పటికే 5.03 లక్షల మంది ఫీజు చెల్లించారు.

# పెద్దపల్లి కా ఎంపీ కౌన్. !

## కాంగ్రెస్,బి.ఆర్.ఎస్ మధ్యే ఫైట్.
## ప్రముఖంగా వినిపిస్తున్న వర ప్రసాద్' పేరు.
## వివాద రహిత విద్యా వంతుడి గా గుర్తింపు.

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 03,అక్షరం న్యూస్.







త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ విజయ దంక మోగించాలని కసరత్తులు మొదలు పెట్టింది. అందుకు తగినట్లుగానే పార్టీ టికెట్ ఆశావాహులు తమ తమ లాబీయింగ్ మొదలు పెట్టారని చెప్పుకోవచ్చు.గెలుపు గుర్రాలకే సీట్లు కేటాయించాలనే హై కమాండ్ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకత్వం కూడ తెలంగాణ లో క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదల తో పావులు కధుపుతుంది.ఇక పెద్దపల్లి పార్లిమెంట్ విషయానికొస్తే, ఒకప్పుడు ఇది కాంగ్రెస్ కంచు కోటగా భావించ బడేది. ప్రముఖ రాజకీయ పండితులు జి.వెంకట్ స్వామి ఈ నియోజక వర్గం నుంచే గెలిచి జాతీయ నాయకులు గా ఎదిగారు.ఎస్.సి.రిజర్వేడ్ కావడం కూడ ఈ నియోజకవర్గ విశేషం. పెద్దపల్లి పార్లిమెంట్ పరిధి లో చెన్నూర్,బెల్లంపల్లి,దర్మపురి,రామగుండం,మంథని,పెద్దపల్లి నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్లీన్ స్వీప్ చేశారు. పార్లిమెంట్ పరిధి లోని అన్నీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఏం.ఎల్.ఏ. లు గెలువడంతో ఈ సారి కాంగ్రెస్ గెలుపు ఖాయమనే సర్వే లు వెలువడుతున్నాయి.గత 10 సంవత్సరాల నుంచి బి.ఆర్.ఎస్ అబ్యర్ధి గెలుస్తూ వచ్చారు.కానీ ఈ సారి మార్పు ఖాయంగా కనిపిస్తుంది. అయితే ఎవరు బరిలో ఉంటే ఖచ్చితంగా గెలుస్తారో అనే ప్రశ్నలు తలెత్తడం మొదలయ్యాయి. కాంగ్రెస్ నుంచి వివేక్ కుమారుడు వంశీ, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ పేర్ల తో పాటు వరప్రసాద్ పేరు కూడ తెర మీదికి వచ్చింది.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వర ప్రసాద్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు కాగా సింగరేణి కార్మికుల తో మంచి సంభందాలు కలిగి ఉన్నారు. ,యువజన కాంగ్రెస్ లో చురుగ్గా పాల్గొన్న వివాద రహిత విద్యా వంతుడిగా కాంగ్రెస్ పార్టీను అంటిపెట్టుకుని ఉన్నారు.కష్ట కాలం లో కూడ పార్టీ జెండా మోసిన కార్యకర్తగా ప్రజల్లో గుర్తింపు ఉంది.పార్టీ లో కష్టపడి అంచెలంచలుగా ఎదిగారు, గతం లో కూడ పార్టీ కోసం కష్ట పడి పనిచేసి అప్పటి సినియర్ నాయకులు ముకుంద రెడ్డి లాంటి నేతల మెప్పు కూడ పొందారు.జెడ్ పి.టి.సి.గా యువజన కాంగ్రెస్ కార్యదర్శి గా, ఆంధ్రప్రదేశ్,కర్నాటక, తమిళనాడు,పుదుచ్చేరి,రాష్ట్రాలకు ఇంచార్జిగా భాద్యతలు నిర్వహించడంతో పాటు, రాహుల్ గాంధీ కు సన్నిహితుడిగా మంచి పేరుంది.ఇక ఇతర పార్టీ ల విషయానికి వస్తే బి.ఆర్.ఎస్ నుంచి వెంకటేష్ నేత, బి.జె.పి.నుంచి మంద కృష్ణ మాదిగ,ఆయా పార్టీల ఆశ వాహుల జాబితాలో వినిపిస్తున్న పేర్లు.అభ్యర్థులు ఎవరైనా పోటీ మాత్రం కాంగ్రెస్,బి.ఆర్.ఎస్.మధ్యే ఉండబోతుంది.కాంగ్రెస్ అధినాయకత్వం విద్యా వంతులైన యువకులకు స్థానం కల్పించాలని, వారిని చట్ట సభల్లో ప్రతినిద్యం వహించేలా ప్రోత్సహించాలని చేసిన సూచనల మేరకు వర ప్రసాద్ కోసం పెద్దపల్లి పార్లిమెంట్ స్థానం పదిలం అయ్యిందనే టాక్ నడుస్తుంది. పోటీలో వివేక్ వెంకట స్వామి కుమారుడు వంశీ ,ఆగం చంద్రశేఖర్ పేర్లు విన వస్తున్నా,గతం లో వీరు ఓటమి పాలవడం తో పాటు ప్రజల తో సంభందాలను మెరుగు పర్చుకోలేదు, ప్రజా సమస్యల పై పోరాటాలు చేయలేదు, సరికదా దశాబ్దాలు గా కరడు కట్టిన కాంగ్రెస్ వాధిగా పేరున్న వెంకటస్వామి కుటుంభం నుంచి బి.జె.పి మరకలను అంటించుకున్న వివేకానంద్ ను ప్రజలు ఆదరిస్తారా అనే అనుమానం కూడ ఉంది. ఎట్టి పరిస్తితుల్లో కూడ పెద్దపల్లి సీటు చేజారకుండా ఉండేదుకు జిల్లాలోని సినియర్ నాయకులు సైతం వర ప్రసాద్ పేరును ప్రస్తావిస్తున్నట్లు సమాచారం.తద్వారా రాహుల్ గాంధీ సూచనలను అమలు చేస్తూ విద్యావంతులైన యువత ను ప్రోత్సహించి నట్లవుతుందని పార్టీ సీనియర్ నాయకులు ఆ దిశ లో పావులు కదుపుతున్నట్లు గా నియోజక వర్గం లో టాక్ నడుస్తుంది.పార్టీ అధిష్టానం ఎటువైపు మొగ్గు చూపుతుందో, ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తుందో వేచి చూడాల్సిందే.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు.

## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు.
## రామగుండం సి పి రేమా రాజేశ్వరి ఐపీఎస్.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 3/అక్షరం న్యూస్:



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్.,(డిఐజి) ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిమద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది.మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-01-2024 నుండి 01-02-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీసీ,188,హైదరాబాద్ నగర పోలీసు చట్టం,ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలుఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడిగించామని సిపి తెలిపారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.చిన్నపిల్లలు,వృద్ధులు,రోగులు ,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.వివిధ కార్యక్రమాల సందర్బంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ నిషేధాజ్ఞలు 01-01-2024 నుండి 01-02-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం,ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# కొడకండ్ల సిఎస్ఐ చర్చ్ లో హనుమండ్ల రాజేందర్ రెడ్డి 67వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన రిక్క శ్రీవాణి



**కొడకండ్ల, జనవరి03(అక్షరం న్యూస్):**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనహృదయ నేత హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67 వ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని కొడకండ్ల సీఎస్ఐ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు హనుమాండ్ల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి వారి కుటుంబం కొరకు ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించి,ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని వారి కుటుంబం పేద ప్రజల కొరకు ఎల్లవేళలా కృషి చేస్తూ ఉండాలని,వారు పెట్టినటువంటి ట్రస్టు ద్వారా ఎంతో మంది పేద పిల్లలకు ఉపాధి కలగాలని వారు నిత్యం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మంచి ఉన్నతమైన స్థితిలో ఉండాలని వారు చేస్తున్నటు వంటి సామాజిక సేవా కార్యక్రమా లన్నీ కూడా దేవుడు ఆశీర్వదించి, వారిని చల్లగా చూడాలని ప్రార్థనలు చేశారు.అనంతరం అందరి సమక్షంలో కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రిక్క శ్రీవాణి మాట్లాడుతూ కొడకండ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఈరోజు ఒక సంతోషకరమైన రోజుగా భావించడం గొప్ప వరమని, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి రోజున మరియు బడుగు బలహీన వర్గాల కొరకు అనునిత్యం పరితపిస్తూ ప్రతిక్షణం అందరి మన్నలను పొందుతూ ఎన్నో సామాజిక,చైతన్యవంతమైన సహాయ సహకారాలు అందిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూ అందరి క్షేమం కోరుకునే మంచి మనసున్న మహా నేత ప్రముఖ వైద్య నిపుణులు హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67వ జయంతిని జరుపుకోవడం ఎంతో సంతోషకర మని ఆమె అన్నారు.అలాంటి మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమానికి పిలవగానే విచ్చేసిన అతిధులు అందరికీ పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నెమరుగోముల వెంగళరావు,మాజీ ఉపసర్పంచ్ వనంమోహన్,డైరెక్టర్ వీరదాసు శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు మసురం మనోహర్, మాజీ సర్పంచ్ ఉప్పల సోమయ్య, స్థానిక మహిళలు,పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను స్వీకరించిన 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్.

**హనుమకొండ , పరకాల, జనవరి 03, అక్షరం న్యూస్.**

పరకాల పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా వెలమవాడ ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 8' గంటలకు 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ అధ్యక్షతన వార్డు సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అభయహస్తం 6 గ్యారంటీల గురించి తెలియజేస్తూ అందరూ దరాఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం అర్హులందరికీ ఇస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు టిపిఓ రాజు, ఏ ఇ వంశీ కృష్ణ, బిల్ కలెక్టర్ ఐలయ్య, సంధ్య, ఆర్డిఓ అధికారులు, కరెంట్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## 15వ వార్డు సభలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ టి. శేషంజన్ స్వామి.

**హనుమకొండ , పరకాల, జనవరి 03, అక్షరం న్యూస్**

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ టి. శేషంజన్ స్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15వ వార్డ్ కౌన్సిలర్ చందుపట్ల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, రైతులు,రైతు కూలీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం




**పెద్దపల్లి టౌన్ జనవరి 03 అక్షరం న్యూస్**

ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రజలు నిత్యం యోగా వాకింగ్ లాంటి వ్యాయామాలు చేయాలని అందువల్ల ఆరోగ్యంగా ఉంటారని పెద్దపల్లి ఐటిఐ గ్రౌండ్ వాకర్ అసోసియేషన్ కి తెలిపారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పెద్దపల్లి పట్టణంలోని ఐటీఐ గ్రౌండ్స్ వాకర్స్ అసోసియేషన్ వారీ అధ్వర్యంలో బుధవారం రోజున 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజు ఉదయాన్నే మెడిటేషన్ యోగా వాకింగ్ లాంటి వ్యాయామాలు చేయాలని అన్నారు ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలుపు కోసం కృషి చేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఐటిఐ గ్రౌండ్ లో దాదాపు 500 మంది ఉదయం మరియు సాయంత్రం వాకింగ్ చేయడానికి వస్తారని అలాగే గ్రౌడ్ లో ఉన్న సమస్యలను 3 మరియు 4 మసాలాల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యేను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వారు వాకర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీ అండ్ ఎండి గా బాధ్యతలు చేపట్టిన బలరాం ఐఆర్ఎస్‌ను కలిసి శుభాభినందనలు తెలిపిన జనక్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 3/అక్షరం న్యూస్:**

సింగరేణి చెర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ ఐఆర్ఎస్ ను హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం ఐ ఎన్ టి యు సి యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి ఇచ్చిన 6 గ్యారెంటీలు,మానిఫెస్టో అమలు కోసం సహకరించాలని కోరారు.

## వీర ముష్టి కులస్తులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.

### ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి.
### తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ పూర్ణ చారి.




**హనుమకొండ , పరకాల, జనవరి 03, అక్షరం న్యూస్.**

ప్రజా పాలనలో భాగంగా బుధవారం పరకాల పట్టణంలో తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల మున్సిపల్ కమిషనర్ టి శేషు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 9వ వార్డు కౌన్సిలర్ పూర్ణ చారి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రావడంతోనే సకల జనుల సర్వే నిర్వహించి ఆ పత్రాలను చెత్తబుట్టలో వేసిందని, అలాంటివి ప్రజా పాలనలో పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని కోరారు. అదేవిధంగా తమ కాలనీలో వీరముష్టి కులస్తులకు ఇల్లు లేవని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. 9వ వార్డు ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జన్మదిన వేడుకలు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 03 అక్షరం న్యూస్::**

భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినా సావిత్రి భాయి పూలే 194వ జన్మదినం వేడుకలను బుధవారం రామగిరి మండలం లోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్ - ఫోర్ట్ హై స్కూల్ మరియు సాయి ప్రగతి విద్యానికేతన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయినిలందరికీ మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## బట్టు లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించిన గంట కళావతి.

**హనుమకొండ , పరకాల, జనవరి 03, అక్షరం న్యూస్**



పరకాల పట్టణానికి చెందిన బట్టు లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం రోజు పరకాల మహిళా మాజీ బిఆర్ఎస్ అధ్యక్షురాలు గంట కళావతి మృతిచెందిన బట్టు లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమెతోపాటు మహిళా నాయకురాలు సాంబరాజు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనదారులకు జైలు శిక్ష



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 3/అక్షరం న్యూస్:**

రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన మేక కుమారస్వామి తండ్రి పేరు రాములు,సిరాలపు తిరుపతి తండ్రి పేరు గట్టయ్య లను బుధవారం సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా ఇద్దరికీ 5 రోజుల చొప్పున జైలు శిక్ష విధించారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి ఆరో వార్డు కౌన్సిలర్ దామెర మొగిలి.




**హనుమకొండ , పరకాల, జనవరి 03, అక్షరం న్యూస్**

పరకాల పట్టణం విలీన రాజుపేట ఆరవ వార్డు కాలనీలో బుధవారం రోజు ఆరో వార్డు కౌన్సిలర్ దామెర మొగిలి ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, రైతులు,రైతు కూలీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆరో వార్డులో 581 దరఖాస్తు పత్రాలను ప్రజలకు ఇవ్వగా నేటి వరకు 481 ఫారాలను పూర్తి చేసి అధికారులకు అందించడం జరిగిందని తెలిపారు. మిగతావారు కూడా ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన కే ఆర్ పాండు కు శుభాకాంక్షలు తెలిపిన సిఐటియు



**జ్యోతి నగర్ జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం చీఫ్ జనరల్ మేనేజర్ కేదార్ రంజన్ పాండు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామగుండంగా పదోన్నతి పొందిన సందర్భంగా బుధవారం ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కార్యవర్గం వారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి, కార్యనిర్వాహక అధ్యక్షులు కామ్రేడ్ ఈ భూమయ్య, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఈ రాజేశ్వర్ ఉపాధ్యక్షులు ఆర్ సాంబయ్య, రాసపల్లి సంపత్, కార్యదర్శి ఆర్ కుమార్, కోశాధికారి జి బిక్షపతిలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సావిత్రిబాయి పూలే జయంతిలో కంది శిరీషకు సన్మానం.



**హనుమకొండ , పరకాల, జనవరి 03, అక్షరం న్యూస్.**

చదువుల మహా మహాతల్లి భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు దేశానికి మహిళా లోకానికి విద్య దాన ప్రదాత సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసులో పనిచేస్తున్న కంది శిరీష తో పాటు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గ్రామ కార్యదర్శులకు అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు సన్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్వేరో విద్యార్థి సంఘం ఎస్. ఎస్ .యు వరంగల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు రాజు, నాయకులు ఎల్తూరి శ్రీ వర్ధన్,బహుజన్ సమాజ్ పార్టీ పరకాల అసెంబ్లీ ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్, బీఎస్పీ పరకాల అసెంబ్లీ అధ్యక్షులు ఎల్తూరి శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగపూర్ లో ప్రారంభమైన 34వ నేషనల్ హెచ్ ఎం ఎస్ మహాసభలు

**జ్యోతి నగర్ డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హిందూ మజ్దూర్ సభ ఎస్ఎంఎస్ 34వ జాతీయ కాన్ఫరెన్స్ నాగపూర్ లో నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభలు బుధవారం ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా ఉన్న అనేక పరిశ్రమల నుంచి ఎస్ఎంఎస్ అనుబంధ సంఘాల కార్మిక నాయకులు కార్యకర్తలు ఈ సదస్సుకు హాజరయ్యారు. మహిళా కార్మికులకు ఇతరత్రా పరిశ్రమల కార్మికులకు వేరువేరుగా సదస్సులు నిర్వహిస్తున్నారు. కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. రామగుండం ఎన్టిపిసి నుంచి ఎస్ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ఉపేంద్ర హాజరయ్యారు



# 48,192 గృహాల లబ్ధిదారుల నుండి 45,691 దరఖాస్తులు స్వీకరణ

**-ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషస్పందన..**

**-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 3/అక్షరం న్యూస్ :**

ప్రజాపాలన ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా 47 గ్రామ పంచాయతీల్లోను, 23 మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి 48,192 గృహాల లబ్ధిదారుల నుండి 45,691 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తున్నదని చెప్పారు. ప్రజాపాలన



గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన ప్రారంభమైన ప్రజాపాలన 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీలలో జరుగుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ ద్వారా అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు బాధ్యతగా రసీదు అందజేయడంతో పాటు ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. 6వ రోజు న తేదీ 04వ తేదీన యధావిధిగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.

# ఎర్రుపాలెం లో శాతవాహన ఎక్స్ ప్రెస్ ను ఆపాలని ఎంపీ నామ వినతి

## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను మళ్లీ కలిసి మళ్లీ లేఖ అందజేసిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)**

చారిత్రక ప్రసిద్ధ జమలాపురం వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని పరిగణలోకి తీసుకొని ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో శాతవాహన ఎక్స్ ప్రెస్ రైలును కొద్దిసేపు నిలుపుదల చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి ఈ మేరకు లేఖ అందజేశారు. తక్షణమే స్పందించి చర్యలు తీసుకొని, ప్రజలకు , యాత్రికులకు మేలు చేయాలని కోరారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని డోర్నకల్ - విజయవాడ మార్గంలో ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ ఉందని, ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురంలో వెంకటేశ్వర స్వామి చారిత్రక దేవాలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలువై ఉన్నారని, దీనిని తెలంగాణా చిన్న తిరుపతిగా కూడా పిలుస్తారని అన్నారు.ఈ చారిత్రక పుణ్యక్షేత్రానికి ప్రతి ఏడాది 10 నుంచి 15 లక్షల మంది భక్తులు , యాత్రికులు దూర ప్రాంతాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారని ఎంపీ నామ కేంద్ర మంత్రి దృష్టికి తీసికెళ్లారు. ఈ స్టేషన్ లో శాతవాహన ఎక్స్ ప్రెస్ ను కొద్దిసేపు నిలుపుదల చేయకపోవడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయమై తాను గతంలో 15, 17వ లోక్ సభ సమయాల్లో కూడా లోక్ సభలో పలుమార్లు ప్రస్తావించడంతో పాటు పలు విడతలుగా రైల్వే మంత్రి ని, ఎస్సీఆర్ జీఎం ను కలిసి లేఖలు అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని , స్థానిక మండల ప్రజల ప్రయోజనాలను, గణనీయమైన ఆదాయాన్ని గమనంలో ఉంచుకుని శాతవాహన ఎక్స్ ప్రెస్ రైలును ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో ఆగేలా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు ఆదేశాలు



ఇవ్వాలని నామ నాగేశ్వరరావు రైల్వే మంత్రిని కోరారు. ఎర్రుపాలెం లో శాతవాహన ఎక్స్ ప్రెస్ నిలుపుదల చేయడం వల్ల యాత్రికులకు , దూర ప్రాంత భక్తులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి పారదర్శకంగా పథకాలు అమలు చేయాలి.

**ఆరు గ్యారెంటీ పథకాలు ఇస్తామనే దళారులను ప్రజలు నమ్మి మోసపోకండి మద్దెల దినేష్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 3/అక్షరం న్యూస్:

ఆరు గ్యారంటీ పథకాలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారుని వరకు అర్హులైన వారికి పారదర్శకంగా అందించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా బుధవారం గోదావరిఖని లోని 5వ ఇంక్లైన్ లోని 33వ డివిజన్లో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ వచ్చిన సందర్భంగా మద్దెల దినేష్ వారిని కలిసి ప్రజా పాలన కార్యక్రమ బాధ్యత ముఖ్యంగా అధికారులపైనే ఉందని,అర్హులైన వారికి పథకాలు అందజేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు దళారులను నమ్మి పోసపోవద్దు అని అన్నారు.ప్రభుత్వ పథకాలను ఒక బాధ్యతతో ప్రజలకు అందించే ఆలోచనతోనే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాడం అభినందనీయం అన్నారు.పథకాల అమలులో అధికారులు,అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,నిర్లక్ష్యం చేయకూడదని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే,ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ కాలయాపన చేయకుండా నెరవేర్చలని దళారుల జోక్యం ఉండకుండా ఎలాంటి అవినీతి జరుగకుండా అర్హులైన లబ్ధిదారులకు



పథకాలు అమలు చేయాలని మద్దెల దినేష్ ప్రభుత్వాన్ని,అధికారులను కోరారు.

# సావిత్రిబాయికి కొవ్వొత్తులతో నివాళులు



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 03(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలనురు రైల్వే గేట్ దగ్గర బుధవారం చదువుల తల్లి సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా కోవత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్దామని సావిత్రిబాయి మహిళల హక్కుల కోసం, బాలికల విద్యా వికాసం కోసం, సమ సమాజ స్థాపనకు చేసిన కృషి మనందరికీ ఆదర్శం అని మహిళా సాధికారత దిశగా వారి సేవలు చిరస్మరణీయం ఆయన అన్నారుస్త్రీ అభ్యుదయవాది, అణగారిన వర్గాలకు అండగా నిలబడిన శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా స్థానిక నాయకులతో కలిసి కొవ్వతులు వెలిగించి ఘనంగా నివాళులర్పించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో కందుల అశోక్ , మేకల సమ్మయ్య , జంగం కొమురయ్య , మామిడి శెట్టి శంకరయ్య , జిగురు రాజేందర్ , అమ్ముల శంకర్ , తుమ్మల రమేష్ , మాకోటి సదయ్య బండారి చంద్రయ్య , జంగం రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు...

## కోల్ బెల్ట్ ప్రాతాల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.03/ అక్షరం న్యూస్బీ నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాతాల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సింగరేణి సీఎండీ గ భాద్యతలు చేపట్టిన బలరాం ను కోరిన భద్రాద్రి జిల్లా సీపీఐ కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా కోరారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరుగా నూతనంగా భాద్యతలు చేపట్టిన బలరాం (ఐ.ఆర్.ఎస్) కు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైద్రాబాదులోని సింగరేణి భవన్లో బలరాంకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సాబీర్ పాషా సీఎండి బలరాం ను కలిసి బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ కోరారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీగా అధికార యంత్రంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని, కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు.

# జిల్లాలో ముమ్మరంగా సాగు తున్న ప్రజాపాలన కార్యక్రమం

**-ప్రజల నుండి అనూహ్య స్పందన...**

**- ప్రజా పాలన కార్యక్రమంలో 1,72,000 దరఖాస్తులు...**

**-జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.**



**సూర్యాపేట జిల్లా జనవరి 3 (అక్షరం న్యూస్):-**

ప్రజాపాలన కార్యక్రమం లో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన నాలుగు రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో సుమారుగా 1, 72,000 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 11 వార్డు గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని ప్రజల నుండి స్పందన కనిపిస్తుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభ జరుగు ప్రాంతాలలో దరఖాస్తులు అందజేయలేని వారు మరుసటి రోజు అందజేయవచ్చని అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా తమ దరఖాస్తులను అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. నమోదు చేస్తున్న పేర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ఆందోళన చందనవసరం లేదని ప్రతి ఒక్కరికి దరఖాస్తు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమం చేపట్టింది..

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్ )

ప్రజాపాలన కార్యక్రమంలో చేపడుతున్న ప్రజాపాలన సభలలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం తల్లాడ మండల కేంద్రం నారాయణపురం, వీఎం బంజర పెనుబల్లి మండలం, కల్లూరు మండలం కల్లూరు గ్రామ పంచాయితీ, సత్తుపల్లి మున్సిపాలిటీ13 వ వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యల పరిష్కరించే దిశగా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 407 గ్రామ పంచాయతీలు,60 వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, 1 లక్షా 99 వేలకు పైగా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తులను పూర్తి ఉచితంగా, ముందస్తుగానే ఇంటింటికి అందజేసినట్లు, దరఖాస్తుదారులు తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలో అందించాలన్నారు. ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దరఖాస్తుల స్వీకరణ ప్రశాంతంగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరిస్తే సరిపోతుందని ఏ ఇతర ధృవీకరణ పత్రాల అవసరం లేదన్నారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని, అట్టి రశీదును జాగ్రత్తగా భద్రపర్చుకోవాలన్నారు. కుటుంబానికి ఒక దరఖాస్తు సమర్పించాలని, కుటుంబ సభ్యులు ఏ పథక లబ్ది కావాలో అది పూరించాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో సందేహాలు నివృత్తి కొరకు సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ అప్పారావు, ఏడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, డిఆర్డీవో విద్యాచందన, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎంపిడివో లు కొండపల్లి శ్రీదేవి, తాసిల్దార్ రవికుమార్, పెనుబల్లి తహసీల్దార్ ప్రతాప్, సత్తుపల్లి మునిసిపల్ కమీషనర్ సుజాత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సి అండ్ ఎండి ని కలిసిన ఐ ఎన్ టి యు సి నేతలు



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 3/అక్షరం న్యూస్:

ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం సింగరేణి భవన్ హైదరాబాద్ లో సి అండ్ ఎండి గా బాధ్యతలు స్వీకరించిన బలరాం ఐ ఆర్ స్ ను మర్యాద పూర్వకంగా ఐ ఎన్ టి యు సి పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే సింగరేణి ఉత్పత్తి,ఉత్పాదకత సింగరేణి ఉద్యోగుల రక్షణ,సంక్షేమం పట్ల దృష్టి సారించాలని కోరారు.ఇట్టి కార్యక్రమం లో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి,పెద్దపల్లి సంఘటిత, అంఘటిత కార్మికుల అధ్యక్షుడు వడ్డేపల్లి,దాసు, సెంట్రల్ సెక్రెటరీ బత్తుల పోషయ్య,సురేష్ పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలి :

- **అన్ని కాలాలు నింపడం వల్ల దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ చేయుట సులభమవుతుంది...**
- **జిల్లా కలెక్టర్ ప్రియాంక అల...**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 3/అక్షరం న్యూస్ :**

ప్రజాపాలన దరఖాస్తుల్లో అన్ని అంశాలు పూరించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం దమ్మపేట మండలం మొండివర్రే గ్రామ పంచాయతి లో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామసభలో ప్రజలు ఇస్తున్న దరఖాస్తులు పరిశీలించి స్వయంగా అవగాహన కల్పించారు. ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని సిబ్బందికి చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులతో పాటు ప్రజలు అందించే ఇతరత్రా చేయు దరఖాస్తులు సైతం తీసుకోవాలని, రిజిస్టర్ లో నమోదులు చేయాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులు ప్రతి ఇంటికి ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు తీసుకోవడంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలు నివృత్తికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుతో పాటు సహాయతకు ప్రభుత్వ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. దరఖాస్తులు ఇవ్వడానికి గ్రామసభలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా క్రమ పద్దతిలో దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులతో పాటు ప్రజలు ఇచ్చే ఇతర దరకాస్తులు రిజిస్టర్ లో నమోదులు చేయాలని చెప్పారు. దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, దరఖాస్తులో ప్రతి కాలాన్ని నింపు విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని కాలాలు నింపడం వల్ల దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ చేయుట సులభమవుతుందని చెప్పారు. ప్రతి దరఖాస్తును రిజిస్టర్లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు రసీదు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రమాకాంత్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లల చదువుకై పోరాడిన సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

- **అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ**

. వరంగల్ జిల్లా/నర్సంపేట జనవరి 3 అక్షరం న్యూస్/సామాజిక విప్లవకారిణి, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, వ్యతిరేకంగా ,శూద్రుల, అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన వారు మన దేశపు తొలి ఉపాధ్యాయునిగా చరిత్రలో తిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న మహోన్నతమైన మహిళ రచయిత సామాజిక రుగ్మతలను నిరసించిన ఉద్యమకారిణి సావిత్రి భాయి పూలే జీవితం మహిళా ఉద్యమాలకు ఎంతో స్ఫూర్తిదాయకం అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐఎఫ్డి డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల.రాగసుధా అన్నారు. భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే గారి 193వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జన్ను జమున అధ్యక్షతన జరిగిన సమావేశంలో వంగల రాగసుధా మాట్లాడుతూ పూలే దంపతుల కృషి వల్లనే ఈ దేశంలో కులాలకు అతీతంగా స్త్రీలకు, విద్య అందించబడుతున్నదని తద్వార సాంఘిక దురాచారాలు కొంత దూరమయ్యాయని ఈక్రమంలో ప్రభుత్వాలు అన్నిరంగాల్లో మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని మనువాద బ్రాహ్మణీయ బావజాలం పెను ప్రమాదంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో సగబాగమైన మహిళల రక్షణే సమాజ రక్షణ అందుకోసం మహనీయుల ఆశయాలను కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని కార్యకర్తలు మహిళలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య నాయకురాలు చొప్పరి పద్మ, గోనెల అనిత, గుజ్జుల ప్రియాంక, చింతకింది మనమ్మ, జన్ను నీలా, గణిపాక బిందు, గజ్జి అరుణ ,మైదం పద్మ మహమ్మద్ ఫాతిమా, మెరుగు జయ తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్లు యువకుడు భానుప్రకాష్ పాస్ పోర్ట్ పోయినది..



ఖమ్మం/తల్లాడ జనవరి 3 ( అక్షరంన్యూస్)

ఖమ్మంజిల్లా తల్లాడ మండలం నూతనకల్లు గ్రామానికి వరికొల్లు భాను ప్రకాష్ కు పాస్ పోర్ట్ పోయినది. ఆ యువకుడు తన ద్విచక్ర వాహనం తో నూతనకల్ ఇంటి వద్ద నుంచి తల్లాడ వెళు ్తండగా మార్గమధ్యలో నెంబర్ గల %జ% 7387923 పాస్ పోర్ట్ పోయినది. మిట్టపల్లి, తెలుగవరం, వెంకటగిరి అడ్డరోడ్డు, తల్లాడ సరిహద్దు ప్రాంతాల్లో జారిపోయినదని విలేకరులకు వెల్లడించారు. ఈ పాస్ పోర్ట్ ఎవరైనా దొరికితే 7036839034 ఈ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## స్త్రీల. హక్కులు పరిరక్షించబడుతున్నాయంటే ఆమె కృషి వల్లే



ఓదెల/పెద్దపల్లి జనవరి 03

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు. నిర్వహించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు బి సాంబయ్య మాట్లాడుతూ భారత మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, సావిత్రి భాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు

ఈ రోజు అమ్మాయిలు స్వేచ్ఛగా చదువుకుంటున్నారంటే, స్త్రీల హక్కులు పరిరక్షించబడుతున్నాయంటే ఆమె కృషి ఫలితమే అని వివరించారు. ఆమె జీవిత చరిత్రను, ఆమె కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకున్నప్పుడే మన జీవితాలకు సార్థకత వస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. శ్రీనివాస్, భద్రయ్య, ఎన్ శ్రీనివాస్, సిహెచ్ రమేష్, జైపాల్ రెడ్డి, రఘుపతి,అమృత కిషోర్, షబానా బేగం, జి. రవి., తోట రవిందర్, పద్మావతి, సుజన, సంజీవ్ మరియు ఏఎస్ఐ రత్నాకర్,కానిస్టేబుల్లు శివశంకర్, రాజేందర్ , శ్రావణ్, సి ఆర్ పి తిరుపతి తదితరులు పాల్గున్నారు .

# శ్రీ కోదండ రామాలయంలో లక్ష తులసి అర్చన వైభవం...




ఖమ్మం/ వైరా జనవరి 3 (అక్షరంన్యూస్)

వైరా కోదండ రామస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ప్రయుక్త శతసహస్య లక్ష తులసీదళార్చన వైభవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు స్వస్తిశ్రీ శోభాకృత నామ సంవత్సర మార్గశిర బహుళ దివ్య సప్తమి బుధవారం 9 గంటలకు వైరా పట్టణ సంరక్షణ మరియు భక్తుల శ్రేయస్సు కొరకు ఆలయంలో వేంచేసి ఉన్న స్వామివారి దివ్యమూర్తులకు నవ కలిసపనం మరియు విశేష పుణ్యపద శత సహస్ర లక్ష తులసి పూజను అత్యంత వైభవంగా నిర్వహించామని ఆలయ అర్చకులు ఆరుట్ల సతీష్ కుమార్ చార్యులు తెలిపారు. ఒకరోజు ముందు నుండే లక్షార్చిన తులసీ దళాలను మహిళా భక్తులు శ్రీ రామ జయ రామ జయజయ రామ అంటూ భక్తిపారవశంతో ఏర్పాట్లు చేశా రు. కనుల పండుగగా కోదండ రామునికి లక్ష తులసి అర్చన వైభవం ఘనంగా నిర్వహి ంచారు. హనుమాన్ భక్తులు శ్రీరామ భక్త మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భజ నలు చేస్తూ 108 సార్లు హనుమాన్ చాలీసా జపిస్తూ శ్రీరామ జయ రామ జయజయ రామ అంటూ శ్రీరామ సంకీర్తన చేస్తూ అర్చకులు అందించిన అక్షంతలను స్వీకరిం చారు. అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యా రు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు రాజ్యలక్ష్మి దంపతులు, గజ్జల కృష్ణమూర్తి మణెమ్మ దంపతులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతులు ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత మిట్టపల్లి మహాలక్ష్మి వజినేపల్లి సునీత నాళ్ళ నాగమల్లేశ్వరి రంగా వాసవి కొదుమూరు భాగ్యలక్ష్మి కొప్పురా వూరి ఝాన్సీ రంగా సుశీల మిట్టపల్లి అనురాధ శ్రీరామ భక్త మహిళ బృందం పాల్గొన్నారు.

# కోల్ బెల్ట్ ప్రాతాల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

**సింగరేణి సీఎండీ గ భాద్యతలు చేపట్టిన బలరాం కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.కె. సాబీర్ పాషా**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.03/ అక్షరం న్యూస్‌బీ నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక ద్రుష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాతాల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సింగరేణి సీఎండీ గ భాద్యతలు చేపట్టిన బలరాం ను కోరిన భద్రాద్రి జిల్లా సీపీఐ కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా కోరారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరుగా నూతనంగా భాద్యతలు చేపట్టిన బలరాం (ఐ.ఆర్.ఎస్) కు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైద్రాబాదులోని సింగరేణి భవన్లో బలరాంకు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సాబీర్ పాషా సీఎండి బలరాం ను కలిసి బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ కోరారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీగా అధికార యంత్రంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని, కార్మికుల సంక్షేమం, సమస్యల పరిస్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు.

# చదువుల తల్లి సావిత్రిబాయికి ఘనంగా కొవ్వొత్తులతో నివాళులు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 03

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కొలనురు రైల్వే గేట్ దగ్గర బుధవారం చదువుల తల్లి సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా కోవత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్దామని సావిత్రిబాయి మహిళల హక్కుల కోసం, బాలికల విద్యా వికాసం కోసం, సమ సమాజ స్థాపనకు చేసిన కృషి మనందరికీ ఆదర్శం అని మహిళా సాధికారత దిశగా వారి సేవలు చిరస్మరణీయం ఆయన అన్నారు.స్త్రీ అభ్యుదయవాది, అణగారిన వర్గాలకు అండగా నిలబడిన శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా స్థానిక నాయకులతో కలిసి కొవ్వతులు వెలిగించి ఘనంగా నివాళులర్పించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు

కందుల అశోక్ , మేకల సమ్మయ్య , జంగం కొమురయ్య , మామిడి శెట్టి శంకరయ్య , జిగురు రాజేందర్ , అమ్ముల శంకర్ , తుమ్మల రమేష్ , మాకోటి సదయ్య బండారి చంద్రయ్య , జంగం రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు...

## నున్నా రమణ మృతికి సంతాపం - నివాళి ..

**రమణ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ నామ క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జీవన్ కుమార్, చిత్తారు సింహాద్రి యాదవ్ తదితరులు**

ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సోదరుడు నున్నా రమణ ఇటీవల అకాల మరణం పొందిన తరుణంలో బుధవారం ఖమ్మంలోని సీక్వెల్ లో జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం నుంచి పలువురు హాజరై రమణ చిత్రపటానికి పూల మాల వేసి,




సంతాపం తెలిపి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ , ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ కనకమేడల సత్యనారాయణ , సీపీఎం జిల్లా నాయకులు బండి రమేష్ , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , తాళ్లూరి శ్రీకాంత్ , నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ ఐదవ తరగతి గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి..

**ప్రిన్సిపాల్ మైథిలి**



ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

టేకులపల్లి ఖమ్మం అర్బన్ లోని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు అర్హులైన నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని 2024 జనవరి 6వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ తరగతి ప్రవేశాల కోసం ఫిబ్రవరి 11న, ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు %ష్ట్రజూ:ఏ/స్త్రఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ షవఎంఊవ% ను సందర్శించాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి షాక్..కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /హైదరాబాద్ /అక్షరం న్యూస్ :వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీప్ దాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు హైదరబాద్ గాంధీ భవన్ లో ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీప్ దాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.అనంతరం సిఎం. రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వేముల శ్రీనివాస్, నెక్కొండ కవిత కిషన్, చీకటి శారద ఆనంద్ , షార్జా బేగం, మామిండ్ల రాజయ్య యాదవ్, మాజీ కార్పొరేటర్లు వీరగంటి రవీందర్ స్వామి చరణ్, తాడిశెట్టి విద్యాసాగర్, వేల్పుల మోహన్ రావు, గోల్కొండ రాంబాబు, మైసారపు సిరిల్ లారెన్స్, సిల్వేరు విజయ్ భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు పోగుల శ్రీనివాస్, నలుబొల సతీష్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకన్న జక్కుల రవీందర్ యాదవ్ పోతుల శ్రీమాన్ సయ్యద్ విజయశ్రీ రజాలి, బంక సరళ సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు..



ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను సత్తుపల్లిలోని మాధురి పంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. నాయకులు ఆయనకు జన్మదిన, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, యల్లంకి వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్), మీర్జా మైబు, గోవిందు సురేష్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సి అండ్ ఎండికు శుభాకాంక్షలు తెలిపిన సిఐటియు నాయకులు..



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ జనవరి 3/అక్షరం న్యూస్:

హైదరాబాదు సింగరేణి భవన్ లో కొత్తగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం బలరాం నాయక్ కి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్టర్ పా అండ్ ఫైనాన్స్ గా అత్యుత్తమ సేవలు కొనసాగించి ఆ పదవికి వన్నె తెచ్చిన ఆయన అతి తక్కువ కాలంలోనే కార్మికుల మన్ననలు సైతం పొందిన అధికారిగా బలరాం నాయక్ అందరికీ చిరస్థాయిగా గుర్తుండిపోతారని, కార్మికుల కష్టాలు తెలిసిన బలరాం నాయక్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నియమింపబడడం వలన కార్మికుల కష్టాలతో పాటు సంస్థ స్థితిగతులనిఅంచనా ప్రకారం వేసుకుంటూ సింగరేణిని అభివృద్ధి పథంలో కొనసాగించుకుంటూ కార్మికుల కష్టాలు తీర్చాలని వారు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు,తెలంగాణ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, రామగుండం1, ఏరియా బ్రాంచ్ నాయకులు ఎస్కే గౌస్,సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి,జి సాయికృష్ణ,సాగర్ పాల్గొన్నారు.

# పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్: కొత్వాల**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.03/ అక్షరం న్యూస్‌బీ పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం, సూరారం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన సభల్లో కొత్వాల పాల్గొని, లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులు పెట్టుకునే విధానాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణబద్దులయ్యారన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల అమలుకై ప్రజల వద్దకే ప్రజాపాలన పేరుతొ సభలు నిర్వహిస్తున్నదని, అర్హులైన ప్రజలు సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని, అనంతరం అధికారులు విచారణ జరిపి అర్హులను నిర్ణయిస్తారని కొత్వాల వివరించారు. ఈ కార్యక్రమాల్లో సిడిపిఓ కనకదుర్గ, పీఆర్.ఏ.ఈ అనిల్ కుమార్, ఏ.ఈ.ఓ అనురిక, ఏ.డబ్ల్యూ.ఈటి రాజమణి ఊర్మిళ, సర్పంచ్ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పిట్టల రామారావు, సోమా వెంకటరెడ్డి, కందుకూరి రాము, నాగిరెడ్డి, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాండురంగాపురం, సూరారం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన సభల్లో పాల్గొన్న కొత్వాల కార్యక్రమం అనంతరం పాండురంగాపురం తండా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం దీక్షపొందిన అయ్యప్ప స్వాములకు ఇరుముడుల కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అయ్యప్ప దిశా ఎంతో కఠినమైనదని, పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ స్వామి, నాగిరెడ్డి, పిట్టల రామారావు, గండు భరత్, సోమా వెంకటరెడ్డి, కోటా వెంకట్రామయ్య , తదితరులు పాల్గొన్నారు.

## మూడు వేల కోట్ల నిధులతో వికారాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

- **పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు.**
- **6 గ్యారంటీలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి.**
- **బంట్వారం మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.**



వికారాబాద్, జనవరి 03, అక్షరం న్యూస్ :

వికారాబాద్ నియోజకవర్గాన్ని రానున్న కాలంలో మూడు వేల కోట్లతో అభివృద్ధి చేసుకుందామని, పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించే దిశలో ప్రభుత్వం ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు బుధవారం బంట్వారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రభుత్వ కృషి చేస్తుందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో సాధ్యమైనంత వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఆరవ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని , ప్రస్తుతం అందుబాటులో లేని వారికి తిరిగి నాలుగు నెలల తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అర్హులందరూ వినియోగించుకోవాలని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. లబ్ధిదారులకు నష్టం వాటిల్లకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను యధావిధిగా అందజేయడం జరుగుతుందని, మునుముందు లక్ష 116 తో పాటు తులం బంగారము లేదా లక్షా అరవై వేల రూపాయల చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్థానిక సర్పంచ్ ఆలంపల్లి లావణ్య శ్రీనివాస్, జెడ్పిటిసి కోటిపల్లి సంతోషా రాజు, ఎంపీపీలు ప్రభాకర్ , శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ పద్మ వెంకటేష్, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం

- **రాష్ట్ర సహకారంతో కొత్త గనులు-సంక్షేమం విస్తరణ**
- **రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు**
- **సింగరేణి సీఎండీ ఎన్.బలరాం**



మంచిర్యాలబ్యూరో,జనవరి3,(అక్షరం న్యూస్): తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు చైర్మన్ అండ్ ఎండీగా ఎన్.బలరాం బుధవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఆ క్రమంలో చూస్తే..తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సీఎండీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అయితే సింగరేణి భవన్ లో ఆరోజు అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు ప్రకటించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని,కొత్త గనులను ప్రారంభించుకోవడంతో పాటు థర్మల్, సోలార్ విద్యుత్ ను మరింత విస్తరింపజేస్తామని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నామని,అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకోనున్నామని బలరామ్ తెలిపారు.సింగరేణి సంస్థ అభివృద్ధి తో పాటు సమీప గ్రామాల అభివృద్ధిని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తృతపరచనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, దానికోసం అధికారులు,ఉద్యోగులు,కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

### బలరాంకు అభినందనల వెల్లువ...

సింగరేణి భవన్ లో చైర్మన్-ఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరామ్ కు అభినందలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ డైరెక్టర్(ఫైనాన్స్,పర్సనల్ )పవిత్రన్ కుమార్, ఐఆర్ఎస్,ఉత్తరప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్, సెంట్రల్ కోల్ ఫీల్ట్స్ చైర్మన్ అండ్ కోలిండియా డైరెక్టర్ టెక్నికల్ బి.వీరారెడ్డి,సింగరేణి డైరెక్టర్లు ఎన్.వి.కె.శ్రీనివాస (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఈడీ(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీఎం సేఫ్టీ గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.వి.రాజశేఖరరావు,సింగరేణి అధికారులు, ఉద్యోగులు అభినందలు తెలి పారు.

## చట్ట విరుద్ధంగా లింగనిర్ధారణ చేపట్టిన వారిపై కఠిన చర్యలు

**జిల్లాలో ఉన్న ప్రతి స్కానింగ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్: ప్రియాంక అల**

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జనవరి.03/ అక్షరం న్యూస్‌బీ చట్ట విరుద్ధంగా లింగనిర్ధారణ చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల హెచ్చరించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన పిసి మరియు పి.ఎన్. డిటి ప్రోగ్రాం అధికారులు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి స్కానింగ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో అబార్షన్ రేటును తగ్గించడం కొరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల వారు ప్రతీ నెల అబార్షన్ల నివేదికను సమర్పించవలసినదిగా సూచించారు. చట్ట విరుద్ధంగా లింగనిర్ధారణ చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వి.ఎల్. శిరీష ,డిఎస్పీ షేక్. రెహమాన్, ఎం.సి.హెచ్ మరియు పిసిపిఎన్డిటి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చైతన్య, డిపిఆర్ఓశ్రీనివాసరావు , డిప్యూటీ డెమోలు ఎం.డి.ఫైజ్ మోహిద్దిన్, నాగలక్ష్మి ,హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ పాల్గొన్నారు .



# ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రజా పాలన కార్యక్రమం





- పథకాలు అమలు లేనిపక్షంలో ప్రజల తరపున పోరాటానికి సిద్ధం
- అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి,
- ఆందోళన చెందొద్దు.. అందరికీ అవకాశం ఉంటుంది..
- పథకాల అమలు కోసం ప్రజల పక్షాల నిబడతాం మున్సిపల్ చైర్‌పర్సన్ : కాపు సీతాలక్ష్మి

భద్రాద్రి జిల్లా కొత్తగూడెం జనవరి.03 అక్షరం టౌన్ న్యూస్‌బీకొత్తగూడెం నియోజకవర్గ ప్రజల సంక్షేమం ,అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని, పథకాల అమలు కోసం ప్రజల పక్షాల నిబడతామని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 35, 31, 19, 15, 11, 3వ వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రజాపాలన తీరును మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పరిశీలించారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో 20వేల దరఖాస్తులు ప్రతి ఇంటికి అందజేశామని , కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో డిసెంబర్ 28 నుంచి కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని, ఎవ్వరూ ఆందోళన చెందొద్దని, పథకాలకు అందరికీ అవకాశం ఉంటుందని, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతోందని, పథకాలను త్వరితగతిన అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు. అనంతరం ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను, హెల్ప్ డెస్క్‌లను సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అందుకు తగిన పరిష్కారాలను అందించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులందరికీ అందజేయాలన్న సంకల్పంతో ప్రతి ఇంటికీ దరఖాస్తులు అందజేశామని, కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ప్రతి వార్డులో రెండు రోజుల పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. టెంట్లు, తాగునీరు, అత్యవసర వైద్య సహాయానికి వైద్య బృందం, ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ సిబ్బందితో పాటు కార్యక్రమాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందిని సైతం కేటాయించి స్థానిక కౌన్సిలర్లచే ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజా పాలనలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులపై ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. పథకాల అమలులో జాప్యం చేస్తే వాటిని అమలు చేసేందుకు ప్రజల పక్షాన నిలబడతామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ.. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి కొత్తగూడెం మున్సిపాలిటీ అబివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని, లేనిపక్షంలో ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలందరూ ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గ్రామసభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని, ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రజలుతమ దరఖాస్తులను అందజేయాలని చెప్పారు. జనవరి 6 వరకు మున్సిపల్ వార్డుల్లో కార్యక్రమం జరుగుతుందని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలిపారు.

### మహిళకు అస్వస్థత.. తక్షణం స్పందించి సపర్యలు చేసిన చైర్‌పర్సన్..

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ తీరును కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విస్తృతంగా పర్యవేక్షణ చేశారు. దీనిలో భాగంగా 35వ వార్డులో పర్యటిస్తున్న తరుణంలో ఓ మహిళ అస్వస్థతకు గురైంది. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పక్కనే ఉన్న మెడికల్ సిబ్బందిని పిలిచి ఓఆర్ఎస్ ప్యాకెట్ తాగించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ప్రభ్వుత్వాస్పత్రికి తరలించారు. కాగా అస్వస్థతకు గురైన మహిళను వెంటనే ఆస్పత్రికి తరలించడం పట్ల కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని పలువురి ప్రముఖులు, స్థానిక ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కౌనిలర్లు బండారి రుక్కుందర్, కోలాపురి ధర్మరాజు, బండి నరసింహారావు, పల్లపు లక్ష్మణ్, భూక్యా శ్రీను, పరమేష్ యాదవ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆర్‌పిలు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగన్నపేట గ్రామా హరిహర దేవస్థానానికి రాములోరి అక్షింతలు



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ జనవరి 3(అక్షరం న్యూస్)

అయోధ్య శ్రీరాములోరి పవిత్ర అక్షింతలు గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చేరుకున్నాయి. భక్తుల శ్రీరామ నామ స్మరణ నడుమ భాజా భజంత్రీలతో గ్రామములోని పురవీధుల గుండా ఊరేగింపుగాతీసుకువచ్చారు. అర్చకులుప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని హరిహర దేవస్థాని చేర్చారు ఈ కార్యక్రమంలో పిల్లల వేషధారణ ప్రజలను ఆకట్టుకుంది భక్తులు మహిళలు యువకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 3/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో లింగారెడ్డిపేట ప్రాథమిక పాఠ శాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జ యంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సి పల్ సాయిబాబా మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భారత దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన సంఘ సంస్కర్త మహిళ చైతన్య మూర్తి అని కొనియాడారు లింగారెడ్డిపేట ప్రాథమి క పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి బండారి అక్షర సావిత్రిబాయి పూలే వేషధారణతో ఆకట్టుకుంది ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం మాట్లాడుతూ మహిళాభ్యుద యం కోసం విద్య కోసం అవిశ్రాంతంగాకృషి చేసిన దేశంలోనే తొలి ఉపాధ్యాయిని సావి త్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూ పిణి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజ్ శశి శంకర్ అంజిలప్ప శ్రీనివాస్ లక్ష్మీనరస య్య జనార్ధన్ సంతోషి శిరీష శ్రావణి భాగ్య లక్ష్మి లింగారెడ్డిపేటపాఠశాల ఉపాధ్యాయు రాలు టి ఉమాదేవి పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# నిఘా నేత్రాలతో నిందితుల పట్టివేత

- 24 గంటల్లోనే దొంగతనం కేసును సేదించిన రామగిరి పోలీసులు




రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 03 అక్షరం న్యూస్:

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి లద్నాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి వైన్ షాప్ లో ఈనెల రెండవ తేదీ మంగళవారం రోజు జరిగిన దొంగతనం కేసును రామగిరి పోలీసులు నిఘా నేత్రాల సహకారంతో 24 గంటల్లోనే దొంగలను పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సతీష్ తెలిపారు..పోలీస్ తెలిపిన వివరాలప్రకారం లద్నాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి వైన్ షాప్ ఉదయం రెండవ తేదీన వైన్ షాప్ తెరవడానికి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉండటం వెంకటేష్ అనే వ్యక్తి గమనించి సమాచారం ఇవ్వడంతో షాప్ వద్దకు వెళ్లి పార్టనర్స్ దాడి రజినీకాంత్, నాగరాజు లక్ష్మణ్, కుమార్ లు చూసే సరికి తాళం పగలగొట్టి ఉండడం గమనించి అనుమానం వచ్చి షాప్ తీసి చూడగా కౌంటర్లు మరి షాప్ లో ఉన్న వస్తువులు పడి ఉండి కౌంటర్ లో ఉన్న 98,000 రూపాయలు దొంగిలించినారని దాడి రజనీకాంత్ ఫిర్యాదు చేయగా రామగిరి ఎస్సై రవి ప్రసాద్ కేసు నమోదు చేసి నిందితులను పట్టుకోడానికి ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఆ చుట్టుపక్కల లో ఉన్న సీసీ కెమెరాలను ఫుటేజ్ లను సేకరించి నిందితులు ఉపయోగించిన ఆటో మరియు నిందితులను గుర్తించడం జరిగింది. వాటి ఆధారంగా నిందితులు బుధవారం మరల మంథని వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం పన్నూరు క్రాస్రోడ్ వద్ద వాహన తనిఖీ లు నిర్వహిస్తున్న సమయంలో నిందితులను పట్టుకోవడం జరిగింది. వారిని వెంటనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా నేరం ఒప్పుకోగా బుధవారం రిమాండ్కు పంపించమని తెలిపారు నిందితుల వివరాలు సయ్యద్ శాఫీ ఉద్దీన్ ముస్లిం, పాన్ షాప్ వ్యాపారం, ఇంకో వ్యక్తి మైనర్ అని తెలిపారు.

### స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు 98,000 రూపాయల నగదు Ts 01 UB 1000 ఆటో.

నిందితులు సయ్యద్ షఫీ ఉద్దీన్ పాన్ షాప్ వ్యాపారం, సమీర్ ఖాన్ ఆటో నడుపుతూ పెద్దపల్లి లో జీవిస్తుంటారు ఇద్దరు స్నేహితులు వారి వ్యాపారంలో వచ్చే డబ్బులు సరిపోక తక్కువ సమయంలో ఎలాగైనా డబ్బులు సులభంగా సంపాదించాలనే ఉద్దేశంతో ఇద్దరు తేది :01-01-2024 రాత్రి సమయంలో చుట్టుపక్కల గ్రామాల్లో ఏదైనా షాపులో దొంగతనం చేస్తే ఎవరికి దొరకమని అనుకోని రాత్రి 11:00 గంటల సమయంలో సమీర్ తెచ్చిన %ఝా 01 ఖదీ% 1000 నెంబర్ గల ఆటో పెద్దపల్లి నుండి మంథని వైపు ఆటోలో వచ్చినారు. లద్దునాపూర్ ఓసిపి టు దగ్గరలో గల మహాలక్ష్మి వైన్స్ కనిపించగానే అక్కడ ఆగి తేదీ :02-01-2024 నాడు సమయం అందుజా 2:30 గంటలకు ఎవరూ లేరని భావించి షెటర్ తాళం పగల కొట్టి అందులోకి ప్రవేశించి అందులో ఉన్న 98 వేల రూపాయల దొంగతనం చేసి ఇద్దరు ఆటోలు తిరిగి పెద్దపల్లి వెళ్ళినారు.నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై రవి ప్రసాద్ మరియు సిబ్బంది కిరణ్, సదానందం లను మంథని సిఐ సతీష్ ప్రత్యేక అభినందించారు..



# సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు

- సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి
- రామకృష్ణాపూర్ ఎస్సై బి.రాజశేఖర్

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి3,(అక్షరం న్యూస్):

విద్యార్థులకు సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించడం మంచిపరిణామమని రామకృష్ణాపూర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రాజశేఖర్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్(డిఐజి),మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలు మేరకు బెల్లంపల్లి ఏసిపి సదయ్య పంతాటి ఆధ్వర్యంలో జాగృతి దివాస్ కార్యక్రమంను బుధవారం మందమర్రి మండలంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల ఎస్ ఆర్ కే పాఠశాలలో విద్యార్థులకు ఆ సైబర్ నేరాలపై స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఆ సందర్భంగాఎస్సై రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థులపై జరుగుతున్నా సైబర్ నేరాలు,సైబర్ క్రైమ్స్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్,అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్,ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల,ఓటీపీ,ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి,సంబంధిత వెబ్సైట్,సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు.ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని,తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు,బంధువులకు,చుట్టూ ప్రక్కల వాళ్లకు ఆ విద్యార్థుల యొక్క గ్రామలలో కూడా సైబర్ నేరాలపై మంచిగా అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు.ఆ కార్యక్రమంలో విద్యార్థులు,టీచర్లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాసనగొట్టు స్వప్నకు కాళేశ్వరం జోనల్ స్థాయి పురస్కారం



కరీంనగర్/ చిగురుమామిడి/ జనవరి 03(అక్షరం న్యూస్)

జనవరి 3 వతేదీన భారతదేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వారు పెద్దపల్లి ,మంచిర్యాల, భూపాలపల్లి ,కొమురంభీం ,ఆసిఫాబాద్ జిల్లాల నుండి కాళేశ్వరం జోనల్ స్థాయిలో ఉత్తమ మహిళా ఉద్యోగులను ఎంపికచేయగా పెద్దపల్లి జిల్లా రొంపికుంట పాఠశాలలో పనిచేస్తున్న కరీంనగర్ నివాసి , కవయిత్రి కాసనగొట్టు స్వప్నకు కాళేశ్వరం జోనల్ ఉత్తమమహిళా ఉద్యోగి పురస్కారంలభించింది.సావిత్రిపూలే జయంతి సందర్భంగా, పెద్దపల్లి జిల్లా అమర్ చంద్ కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలోకాసనగొట్టు స్వప్నను ఇట్టి పురస్కారంతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ,కమాన్పూర్ మండలఉపాధ్యాయులు,పలువురు కవులు స్వప్నను ప్రశంసించడం జరిగింది.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/జనవరి 3 (అక్షరంన్యూస్)

తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుదోసల చంద్రం ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలో పాటిరాజం విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయు రాలు,చదువుల తల్లి జన్మదిన వేడుకలను.ప్రతి స్కూల్లో జరపవలసిందిగా పేర్కొన్నరు.భారతదేశంలోనిమహిళలు,బడుగులు ,బహుజనుల విద్యా వ్యాప్తి కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తులు పూలే దంపతులని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్టియుసి నాయకులు ఎం.డి రజాక్ ను సన్మానించిన మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఉద్యోగులు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.03/ అక్షరం న్యూస్

సింగరేణి యూనియన్ ఎన్నికలో కొత్తగూడెం ఏరియాలో ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ను ఘన విజయం సాధించిడంలో విశేష కృషి చేసిన ఐఎన్టియుసి నాయకులు ఎం.డి రజాక్ ను మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఉద్యోగులు మరియు తదితర డిపార్ట్మెంట్లలోని ఉద్యోగులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఐఎన్టియుసి గెలిచిందంటే రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి ఆశీస్సులతోనే ఉమ్మడి జిల్లాలోని కోల్ బెల్ట్ ఏరియాలలో గెలవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోసఫ్ కిషోర్, పెద్దులు, దుర్గా సింగ్, నరేష్, నాగ సాయి సందీప్, రాంబాబు , నాగేశ్వరరావు, ప్రభాకర్, సలీం, ప్రవీణ్. నవీన్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

• కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్



కరీంనగర్/చిగురుమామిడి/ జనవరి 03(అక్షరం న్యూస్)
తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో అమలు చేయనున్న 6 పథకాల కొరకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్ గ్రామ ప్రజలను కోరారు. గురువారం గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజాపాల కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గ్రామస్తులు కచ్చితంగా వినియోగించుకోవాలని అన్నారు.

## అభయ హస్తం దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 3/ అక్షరం న్యూస్ :/
తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అభయహస్తం దరఖాస్తు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సందర్శించారు. అనంతరం దరఖాస్తు కేంద్రం లో ఏర్పాటు చేసిన కౌంటర్లు ను పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రజలకు అర్థమయ్యే విధంగా దరఖాస్తు ఫామ్ లో ఉన్న ప్రతి ఒక్కటి అడిగి తెలుసుకోవాలని అధికారులను కోరారు. అదేవిధంగా 6 గ్యారంటీల పథకాలు దరఖాస్తు చేసుకునే వారికి కాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ అవసరం లేదు అని తెలిపారు. ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి సర్పంచ్ సంధ్యారాణి ఆర్ ఐ శ్రీనివాస్ చారి వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ సెక్రటరీలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్ట దయానంద్ జన్మదిన వేడుకలు

• వేడుకల్లో పాల్గొన్నా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు .



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 3 /అక్షరం న్యూస్ :/
సత్తుపల్లి లో ప్రైవేట్ పంక్షన్ హల్ లో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ జన్మదిన వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గనికి కీర్తి ప్రతిష్ట నిలిపిన ప్రజలందరికి ధన్యవాదాలు అని తెలిపారు . నన్ను అక్కున చేర్చుకున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడటానికి ప్రాధాన్యత గల నియోజకవర్గం సత్తుపల్లిఅని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటు పడ్డాను అని తెలిపారు. నేను ఉన్న పార్టీ జెండా ఎగరాలని కోరుకున్నాని అని పేర్కొన్నారు. సత్తుపల్లి ప్రజలు ధైర్యవంతులు రాగమయి గెలుపుతో సత్తుపల్లి సత్తా చూపించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ఏం చేపట్టిన సత్తుపల్లిలోనే ముందుగా చేపడతాను అని అన్నారు. సత్తుపల్లిలో రాగమయిని గెలిపించి నా గౌరవం కాపాడారు అని అన్నారు. స్వార్థం కోసం స్వలాభం కోసం చేసే బ్రతుకు మాకు అవసరం లేదు ఎల్లప్పుడూ మీ కోసం మీ బాగు కోసమే పని చేస్తానుఅని సత్తుపల్లి ఏం కావాలన్న చేస్తానని అని మాట ఇచ్చారు. గోదావరి జలాలు వైశ్య కాంతుల చేరువులోకి వస్తే నా జీవితం ధన్యం అవుతుంది కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ కు శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## స్త్రీ జీవితానికి వెలుగులకు కారణం


• భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే..

• బహుజన వాది బచ్చల కూర బాలరాజ్.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 3/ అక్షరం న్యూస్ :/
ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టి గూడెం గ్రామంలోని స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో బహుజన వాది బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ఈ సమాజంలో ఇంతటి వివేకమైన జీవితాలు గడుపుతున్నారు, అంటే దానికి కారణం ఈ మాతృమూర్తి చదువుల తల్లి సావిత్రిబాయి పూలేఅని అన్నారు. ఆడపిల్ల తన భర్తతో సంతోషంగా ఉండి భర్తకు ధీటుగా జీవనం పొందుతుతూ ఉంది అంటే దానికి కారణం సావిత్రి భాయి పూలేఅని పేర్కొన్నారు. భారతీయ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడి గా కీర్తించబడిన జ్యోతిరావు పూలే కి అన్ని రకాలుగా తన అండదండలును అందించింది అన్నారు. సావిత్రిబాయి పూలే ప్రపంచ చరిత్రలోనే భర్తతోపాటు ఉద్యమంలో కలిసి నడిచిన ఆదర్శ సహచరునిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అశోక్ లేలాండ్ డ్రైవర్ మృతి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 3/ అక్షరం న్యూస్:/
లారీ మినీ వ్యాన్ (అశోక్ లేలాండ్) ఢీ కొట్టడంతో మినీ వ్యాన్ డ్రైవర్ దుర్మరణం చెందారు. ఈ సంఘటన తల్లాడ – దేవరపల్లి జాతీయ రహదారిపై క్రీస్తు జ్యోతి కాలేజీ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు నుంచి కొబ్బరిబండాలు వ్యాన్ వేసుకుని ఖమ్మం వైపు వస్తున్న అశోక్ లేలాండ్ ఖమ్మం నుంచి తల్లాడవైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కొబ్బరి బొండాల వ్యాన్ డ్రైవర్ గొల్లపల్లి సుబ్బారావు( 38 ) మృతి చెంది వాహనంలోనే ఇరుక్కుపోయాడు. ఈ సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పి సురేష్ సిబ్బందితో కలిసి అక్కడ చేరుకొని గంట పాటు శ్రమించి జెసిబీ సాయంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఏలూరు జిల్లా మున్నూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు .

## ఖమ్మం జిల్లా సీపీగా సునీల్ దత్..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 3 /అక్షరం న్యూస్ :/
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఐపిఎస్ బదిలీల్లో భాగంగా ఖమ్మంపోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ బదిలీ అయ్యారు. నూతనంగా ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ గా సునీల్ దత్తు నియమిస్తూ రాష్ట్ర డిజీపీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2014 బ్యాచ్ కి చెందిన సునీల్ గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించారు. ఖమ్మం జిల్లా నుండి బదిలీపై వెళ్తున్న విష్ణు వారియర్ ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు అందాయి.

# " సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి"

• ప్రాజెక్స నిర్మాణంలో భాగంగా చేపట్టిన 3 పంపౌస్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తి

• యాతాలకుంట టన్నెల్ నిర్మాణం పూర్తి చేయడం వల్ల సత్తుపల్లి ట్రంకు కెనాల్‌కు, లంకాసాగర్ ప్రాజెక్టుకు నీరు

• సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ సంవత్సరం 1.50 లక్షల ఎకరాలకు, రానున్న సంవత్సరం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు

• దమ్మపేట మండలం, గండుగులపల్లి వద్ద 4వ పంపౌస్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి : తుమ్మల నాగేశ్వరరావు



భద్రాద్రి జిల్లా/ మణుగూరు/ జనవరి. 03/ అక్షరం న్యూస్‌బీ సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో టన్నెల్ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం దమ్మపేట మండలం, గండుగులపల్లి వద్ద పంపౌస్ 4 నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13,500 కోట్లతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు 7 వేల కోట్లు ఖర్చు జరిగినట్లు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన 3 పంపౌస్ నిర్మాణ పనులు పూర్తి కాగా ఈ సీజన్‌లో 4వ పంపౌస్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా చేపట్టిన టన్నెల్స్ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, వేగం పెంచేందుకు కావాల్సిన సాంకేతికతను వినియోగించి పనుల్లో వేగం పెంచాలని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. యాతాలకుంట టన్నెల్ నిర్మాణం పూర్తి చేయడం వల్ల సత్తుపల్లి ట్రంకు కెనాల్‌కు, లంకాసాగర్ ప్రాజెక్టుకు నీరు అందించడానికి అవకాశం ఉంటుందని , ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న భూ సేకరణ, అటవీ భూముల సేకరణ, టన్నెల్ నిర్మాణ పనులతో పాటు జెన్‌కో పవర్‌హౌజ్ టెండరు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ సంవత్సరం వర్షాకాలం వరకు వైరా నుండి క్రింది భాగం వరకు గోదావరి జలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనివల్ల నాగార్జునసాగర్ నుండి నీళ్లు విడుదల కాని పక్షంలో పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. అందుకనే ప్రాజెక్టు నిర్మాణంలో ప్రాధాన్యత పనులను వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. వైరా రిజర్వాయర్‌కు లింకు కెనాల్ పనులు పూర్తి చేయాలని, లింకు పూర్తి చేయడం వల్ల ఈ సంవత్సరంలోనే వైరా రిజర్వాయర్‌కు గోదావరి నీళ్లు అందించడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ప్రాజెక్టుకు ఇంకో టన్నెల్ నిర్మించాల్సి ఉన్నందున ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. టన్నెల్ పూర్తి అయితేనే పాలేరు రిజర్వాయర్‌కు నీళ్లు వస్తాయని చెప్పారు. సీతమ్మ సాగర్ పవర్‌హౌజ్‌కు కావాల్సిన అనుమతులు, 3వ టన్నెల్ నిర్మాణానికి అనుమతితో పాటు అక్కడ ఉన్న అటవీ భూములకు అనుమతులు క్లియరెన్సు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రధానంగా అతి కొద్ది ఖర్చుతో వైరా రిజర్వాయర్‌కు నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఇతర సమస్యలన్నీ క్లియర్ చేస్తుందని చెప్పారు. ఈ సంవత్సరం 1.50 లక్షల ఎకరాలకు, రానున్న సంవత్సరం 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. వర్షాకాలంలో పనులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అప్పటి వరకు ఎంతమేరకు పనులు జరగాలో అంతవరకు పూర్తి చేయాలని చెప్పారు. దానివల్ల వర్షాలు వచ్చినా పనులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు సమీప గ్రామాలు ముంపుకు గురికాకుండా ఇరువైపులా రక్షణ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. రక్షణ గోడలు నిర్మాణం వల్ల గోదావరి 6.38 అడుగుల వరకు చ్చిన ఎలాంటి ముంపు సమస్య ఉండదని చెప్పారు. 6.74 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం వల్ల అన్ని మీడియం ప్రాజెక్టులకు నీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం కలెక్టర్లు డాక్టర్ ప్రియాంక అల, విపి గౌతం, సిఈ శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఈలు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఈఈలు అర్జున్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే 192వ జయంతి

### నివాళులర్పించిన బి.సి.హెచ్.ఎస్. ఖమ్మం జిల్లా సమితి.

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ జనవరి 3 /అక్షరం న్యూస్ :/ భారతదేశంలో మొదటి సంఘసంస్కర్త మొదటి ఉపాధ్యాయురాలు రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు అయినా సావిత్రిబాయి పూలే 192 జయంతి సందర్భంగా బుధవారం ఖమ్మం ఆర్ అండ్ బి గెస్టౌస్ వద్ద గలవిగ్రహానికి పూలమాలలు వేసి ఖమ్మం జిల్లా బి.సి. హక్కుల సాధన సమితి ఘనంగా నివాళలర్పించింది. అనంతరం సంఘం సీనియర్ నాయకులు శింగు నర్సింహారావు మాట్లాడుతూ స్త్రీలకు విద్య అవసరం లేదు అని హిందూ మనుధర్మ శాస్త్రం శాసిస్తున్న రోజుల్లో చదువుతోనే గుణాత్మకమైన మార్పు తీసుకు రావచ్చుఅని 1848 జనవరి 1వ తేదీన పూణే పట్టణంలో మొట్టమొదట బాలికల పాఠశాలలను ప్రారంభించిందన్నారు. సమాజంకోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాటం చేసిందని అని కొనియాడారు.

బి.సి. హెచ్. ఖమ్మంజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు తాటి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ అగ్రవర్ణాలు ఆధిపత్యం మనుధర్మం సమాజాన్ని శాసిస్తున్న కాలంలో వాటికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మానవుల మనుగడకు చదవు ద్వారానే సాధ్యమవుతుందని భావించి నిర్భందాలను ఎదుర్కొని నవభారత సమాజానికి పునాదులువేసిందన్నారు. నేటి ప్రభుత్వాలు సంక్షేమం పాఠశాలు కాలేజీల ఏర్పాటుచేయడంలో ఆమె స్ఫూర్తి ఉన్నదన్నారు. అందరికీ విద్య ఉపాధి కల్పించే విధంగా విద్యావిదానం ఉండాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బి.ప్రభాకరాచారి గాదె లక్ష్మీనారాయణ నూనె శిశిదర్ సి.హెచ్. సీతామహాలక్ష్మి నానబాలరామకృష్ణ పేరబోయిన మోహన్ రావు జ్వాల నరసింహారావు మేకల రవి మంద వెంకటేశ్వర్లు బొల్లేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## యువ కళాకారుడు ఊర శివకు ఆర్థిక సహాయం,సన్మానం చేసిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ

**కొడకండ్ల,జనవరి03(అక్షరం న్యూస్):**

అక్షరం న్యూస్ కు భారీ స్పందన వస్తున్నది. 27 డిసెంబర్ 2023న అక్షరం న్యూస్ లో ప్రచురిత మైన యువ తెలుగు కళా సాహిత్యం లో జాతీయ స్థాయి (ఢిల్లీ)కి ఎంపికైన ఊర శివ స్టోరీని చదివిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్న కుమార్ స్పందించారు. ఈ విధంగా స్పందించిన ప్రసన్నకుమార్ కొడకండ్ల జెడ్పిహెచ్ఎస్ తన మిత్రులతో కలిసి ఏర్పరుచుకున్న బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ద్వారా బుధవారం రోజున మోడల్ స్కూల్ లో జరిగిన ఆన్యువల్ డే మరియు సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని,బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ద్వారా సావిత్రి బాయి పూలే ఆశయాలతో స్థానిక మోడల్ స్కూల్ పేద విద్యార్థి అయినటువంటి ఊర శివ యువ తెలుగు కళా ఉత్సవ్ జాతీయ స్థాయిలో సాంప్రదాయ జానపద పోటీలో పాల్గొంటున్న సందర్భంగా ఆ విద్యార్థికి శాలువాతో సత్కరించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.సునిత,బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్నకుమార్ మరియు ప్రధాన కార్యదర్శి రవి చిలుసాని పెరిక మాట్లాడుతూ శివ జాతీయ స్థాయిలో ఊరు పేరు నిలబెట్టాలని అభినందించారు. అదేవిధంగా మనమందరం యువకులను ప్రోత్సహించడం ద్వారా చాలా మంది యువకులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించ డానికి ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు శివను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మోడల్ స్కూల్ మహిళా ఉపాధ్యాయులను బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి నాయక్,స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్,గంటా రవీందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఏఎమ్ఓ శ్రీనివాస్,బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ కార్యవర్గం పాల్గొనారు.

## సమరయోధులు కుటుంబాలకు సహకరించండి..

**- సీఎం రేవంతరెడ్డి కి లేఖ**



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 3 అక్షరం న్యూస్
స్వాతంత్ర్య పోరాటం లో నిజాంల నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసి ఆ తరువాత జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తమ పోరాడిన తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులకు తగిన గౌరవం ఇస్తూ వారి కుటుంబాలకు చేయూతనందించాలని వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నాడు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రం ఏర్పాటుకు సహకరించిన శ్రీమతి సోనియా గాంధీ గారికి మరియు కాంగ్రెస్ పార్టీ కి ధన్యవాదములు తెలుపుతున్నామని కానీ తెలంగాణ సిద్దించిన పది సంవత్సరాల నుండి రాష్ట్రం లో మేము తగిన ప్రాధాన్యతకు నోచుకొక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు. తమరి నాయకత్వంలో ఈరోజు మా, మీ అందరి లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు భావిస్తున్నామని, తెలంగాణ ప్రజల కోసం ప్రజాపాలన చేపట్టిన తమరి నాయకత్వం లో మేము కోరుతున్న కోరికలు మరియు మా సమస్యలు తీర్చుటకు సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నమన్నాడు. తెలంగాణ లో దేశభక్తిని పెంపొందించు విధంగా దేశభక్తుల జయంతులు మరియు సమావేశాలు నిర్వహించుటకు నూతన జిల్లాలలో స్వాతంత్ర్య సమరయోధుల భవణాలు ఏర్పాటు కు సహకరించాలని, అంతవరకు జిల్లా కేంద్రాలలో ఖాళీగా వున్నా పాత భవనాలు తమకు కేటాయించలని కోరాడు. ధరణి కారణంగా నిషేదిత జాభితాలో చేర్చాబడిన స్వాతంత్ర్య సమరయోధుల భూములకు విముక్తి లభించు విధంగా సవరణ చేసి %చీూజ% లు ఇప్పించాలని, ఇప్పటికి పలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో పెండింగ్ లో వున్న ఇంటిస్థలాలు, వ్యవసాయ భూముల ఫైల్లకు మోక్షం లభించు విధంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాల జరిచేయాలిని కోరాడు. అదేవిదంగా తమ ప్రభుత్వ పాలనలో స్వాతంత్ర్య సమరయోధుల వారసులను భాగస్వాములను చేస్తూ శాసనమండలి తో పాటు నామినేటెడ్ పదవులలో కొందరికి అవకాశం కల్పించాలని లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించాడు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలి



కరీంనగర్/చిగురుమామిడి/జనవరి (03) అక్షరం న్యూస్
రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన సందర్భంగా.. ఆటో కార్మికులకు గిరాకి లేక ఇబ్బందులు పడుతున్నా సందర్భంలో బుధవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని చిగురుమామిడి తహసిల్దారు నరేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆటో డ్రైవర్ల పరిస్థితిని ప్రభుత్వం పరిగణలకు తీసుకొని వారికి నెలకు 3వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం వర్తింప చేయడం ద్వారా ఆర్టీసీ మీద సగం భారం తగ్గుతుందన్నారు డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు తాళ్ల నరేష్, జిల్లెల సురేష్, అందే సాగర్, కొంకట హరీశ్, రాజ్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉచిత అల్పాహారం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 03/ అక్షరం న్యూస్ : విద్యార్థులు అల్పాహారం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మణికొండ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలో ఉత్తమ్ ఫలితాలు సాదించాలని సాయంత్రం అదనపు అదనపు తరగతులు నిర్వహించనున్నారు, సావిత్రి బాయి పూలే 193 వ జయంతి సందర్భంగా విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించారు. ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డీ, గంగాధర్ విద్యార్థులకు పరీక్షల వరకు అల్పాహారానికి కావాల్సిన నిధిని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుదోళ్ల శ్రీరాములు, కౌన్సిలర్ వసంత్ చౌహన్, నాయకులు ఏర్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ధ్యేయం :

• కస్తూరి నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 03/ అక్షరం న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ అన్నారు. రాజేంద్రనగర్ అత్తాపూర్ లో ఆదివాసి ఎస్టీ బస్తి లో పూర్తిగా శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలో ఇచ్చిన హామీలో తనను గెలిపించకపోయిన తను ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు చెందేలా చూస్తానని ఆదివాసులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రతి ఒక్కరికి పథకాన్ని లబ్ధి పొందేలా చూసుకోవాలని కార్యకర్తలను కోరారు. అదేవిధంగా శిథిలావస్థకు చేరిన ఇళ్లను అతి త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**-ఎంపీపీ కళావతి**



**వరంగల్ జిల్లా/ సంగెం /జనవరి 03/అక్షరం న్యూస్:** మండలం లోని సర్వసభ్య సమావేశమునకు కందగట్ల కళావతి మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ఇట్టి సమావేశమునకు ఎంపీడీఓ రవీందర్ఉపాధ్యక్షులు బుక్క మల్లయ్య , ఎంపీటీసీ లు, సర్పంచులు మరియు మండలములోని వివిధ శాఖల అధికారులు హాజరైయ్యారు.ఈ సమావేశమును ఉద్దేశించి కందగట్ల కళావతి మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ, మండలములోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. మండలములోని పనులు అన్ని సకాలంలో పూర్తి అయ్యే విధంగా చూడలని మండలములోని వివిధ శాఖలకు తెలియజేసినారు. మరియు సర్వసభ్య సమావేశమునకు సంగెం మండలములోని అన్ని శాఖల అధికారులు అందరు సకాలంలో హాజరు కావలని కోరినారు. ప్రజా పాలనకు సంబంధించిన ఫారములు సత్వరమే తెప్పించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరినారు. గృహాజ్యోతిపై కూడా ప్రజలకు అవగహన కల్పించాలని సదరు అధికారులను కోరినారు. సీసీ రోడ్లకు సంబంధించిన బిల్లులను సర్పంచులకు ఎంపీటీసీలకుసత్వరమే ప్రభుత్వంవిడుదల చేయాలని అన్నారు.గత ప్రభుత్వంలోమంజురి ఐనాగృహలక్ష్మిఇండ్ల బిల్లులు లబ్ధిదారులకు ఇవ్వాలని క్రొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలలో కూడా ప్రజా పంపిణీ చౌక ధరల దుకాణం నెలకొల్పలనిఏకగ్రీవంగా తీర్మాణం చేసినారు. సంగెం మండలములోని అధికారులు అందురు సకాలంలో పని చేయడం వలన సంగెం మండలము ముందంజలో ఉన్నదని కోన్నియడుతూ, అధికారులు అందరు సమన్వయముతో పని చేయాలని అన్నారు.

# టెట్ క్వాలిఫైడ్ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులతో పదోన్నతులు వెంటనే చేపట్టాలి

**- టెట్ క్వాలిఫైడ్ టీచర్స్ ఫోరం వినతి**




**భద్రాద్రికొత్తగూడెం,పినపాక , జనవరి 03(అక్షరం న్యూస్):** ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయ పదోన్నతులను చేపట్టాల్సి ఉంది . ఈ పదోన్నతులను టెట్ క్వాలిఫైడ్ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులతో వెంటనే చేపట్టాలని టెట్ క్వాలిఫైడ్ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల ఫోరం నాయకులు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు సోలం అశోక్ , గుగులోతు రాంబాబు లు మాట్లాడుతూ... ప్రస్తుతం టెట్ అర్హత లేని ఇన్ సర్వీస్ టీచర్లు దాదాపు 91,000 మంది రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్ష రాసి క్వాలిఫై అవ్వడం తప్పనిసరి . టెట్ అనేది ప్రస్తుత పదోన్నతి పొందే వారి విషయంలోనే కాకుండా ఆగస్టు 23 , 2010 తర్వాత పదోన్నతులు తీసుకున్న స్కూల్ అసిస్టెంట్లు తత్సమానమైన కేడర్ మరియు గెజిటెడ్ హెచ్ఎం గ్రేడ్ -2 కేడర్ వారు కూడా ఇందులో పరీక్ష రాయాల్సి ఉంటుంది . అలాగే ఆగస్టు 23 2010 తర్వాత ఎవరైతే ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కింద ప్రత్యేక పదోన్నతి పోస్ట్ (ఎస్ పి పి - 1ఎ, ఎస్ పిపి- 1బి మరియు ఎస్ పి పి -%శ్రీశ్రీ% ) స్కేల్ మరియు ఇంక్రిమెంట్ తీసుకున్న వారిపై మరియు ఎన్నో అంతర్గత సర్వీస్ నిబంధనలపై కూడా దీని ప్రభావం పడనుంది . గతంలోనే వీరికి 2015 మరియు 2019 సంవత్సరాలలో టెట్ నిర్వహించడానికి ఎన్ సీ టీ ఈ అనుమతి ఇచ్చింది. కానీ విద్యాశాఖ అధికారులు సమాచారం అందించలేదు. అందుకే వీరికి మరలా టెట్ నిర్వహించడానికి మరల ఎన్ సీ టి ఈ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది . వీరికి టెట్టు నిర్వహించడం అనేది కాలయాపనతో కూడిన సమస్య మరియు కోర్టు కేసుల కేసుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఫోరం నాయకులు తెలిపారు. కాలయాపన లేకుండా టెట్ క్వాలిఫైడ్ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులతో వెంటనే పదోన్నతులు చేపట్టాలని ఈ సందర్భంగా ఫోరం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .ఈ సమావేశంలో ఫోరం నాయకులతో పాటుగా ఫోరం సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చానగొండ గ్రామంలో ప్రజా పరిపాలన కార్యక్రమం



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 03 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని చానగొండ గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో జి సత్తయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయాస్తం ఆరు గ్యారెంటీ ల పై గ్రామంలో ప్రజా పరిపాలన కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా ఎంపీడీవో జి సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభయాస్తాం 6 గ్యారంటీల దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి సునీత శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఎంపీటీసీ పంచాయతీ కార్యదర్శి ఆశ వర్కర్ల తో పాటు ప్రజలు పాల్గొన్నారు

# ఎఫ్సీఐ క్రాస్ రోడ్ లో రాజీవ్ రహదారిపై ఐలాండ్ ఏర్పాటుకు సన్నాహాలు




జ్యోతి నగర్ జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద రాజీవ్ రహదారిపై ఐలాండ్ ఏర్పాటుకు మున్సిపల్ కార్పొరేషన్ సన్నహాలు చేస్తుంది. ఎన్టిపిసి కార్పొరేటర్ కొలీపాక సుజాత అభ్యర్థన మేరకు బుధవారం రాజీవ్ రహదారి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద ఐలాండ్ ఏర్పాటుకు కొలతలు తీసుకున్నారు. అంబేద్కర్ ఐలాండ్ వద్ద మూడు రోడ్లు మాత్రమే ఉండడంతో ఇక్కడ ఏ విధంగా ఐలాండ్ ఏర్పాటు చేయాలని అంశంపై ఇంకా నిర్ణయం కాలేదు అయితే రాజు రహదారి నిర్వహిస్తున్న హెచ్ కె ఆర్ సంస్థ నుంచి కూడా అనుమతి తీసుకోవాల్సి ఉంది రాజీవ్ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఈ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది ఈ రాస్తాపై సరైన సర్వీస్ రోడ్లు కూడా లేవు ఈ క్రాస్ రోడ్డు వద్ద మూలమలుపు తిరిగే సమయంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో మంది మరణించారు ఎన్టిపిసి నుంచి రామం వైపు వెళ్లేవారు గోదావరిఖని నుంచి ఎన్టిపిసి ఎఫ్సీఐ వైపు వచ్చేవారు ఈ అంబేద్కర్ విగ్రహం వద్ద క్రాస్ కావలసి ఉంటుంది. ప్రస్తుతం ఎఫ్సీఐ వరకు రోడ్డు విస్తరణ కూడా చేపట్టారు. ఇప్పటికే ఎఫ్సీఐకి రోజు భారీ వాహనాలు వెళుతున్నాయి. ఇక్కడ రోడ్డుపై ఐలాండ్ నిర్మించడానికి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు కొలతలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలీపాక సుజాత ఇతర అధికారులు ఉన్నారు ఇప్పటికే గోదావరిఖనిలో చౌరస్తా ఫైలింగ్ లైన్ తిలక్ నగర్ రాజేష్ టాకీస్ లేబర్ కోర్టు వద్ద చిన్న చిన్న ఐలాండ్ ఏర్పాటు చేశారు .లేబర్ కోర్టు వద్ద ఏర్పాటుచేసిన ఐలాండ్ వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఒక్కో ఐలాండ్ నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రగతి కింద గతంలో సుమారు 50 లక్షల వరకు కేటాయించినట్లు తెలుస్తోంది.

# అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం




**పెద్దపల్లి టౌన్ జనవరి 03 అక్షరం న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు బుధవారం పట్టణంలోని 28 వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు వంటింటి గ్యాస్ రూ.500లకే ఇస్తామని చెప్పిన విధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రూ.5 లక్షలు అందజేయాలని ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ముందుగా వృద్ధులు దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు ఆసరా పింఛన్ పొందుతున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే తెలిపారు పెన్షన్కు అర్హులైన కొత్త వారు మాత్రమే చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు ప్రజాపాలన కార్యక్రమాన్ని 6 గ్యారంటీలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేయడానికి ప్రజల వద్దకే ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ప్రతి కుటుంబం వారికి అర్హత కలిగిన పథకాలకు దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రజాపాలన లో దరఖాస్తులు సమర్పించలేని వారు 2024 జనవరి 6వ తేదీ వరకు వార్డ్ లో ఉన్న అధికారికి ఇవ్వాలని సూచించారు వార్డులో అర్హత గల ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొనే విధంగా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ప్రభుత్వ అధికారులు పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు తూముల సుభాష్ రావు భూతగడ్డ సంపత్ అమరేశ్ తదితర ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## వృద్ధురాలి అనుమానాస్పద మరణం..



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ జనవరి 3 (అక్షరం న్యూస్):** నేరేడుచర్ల మండలం పెంచికల్దిన్నె తెలగరామయ్యగూడెం గ్రామానికి చెందిన సోమగాని లీలమ్మ భర్త వెంకటేశ్వర్లు అనే ఆమె తన ఇంటి లో మంగళవారం ఉదయం సమయం లో చూసే సరికి అనుమానాస్పదం గా చనిపోయి ఉన్నది. ఇట్టి ఘటన పై ఫిర్యాది తీసుకొని నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ కేసు నమోదు చేసుకొని మృతురాలిని పోస్ట్ మార్టం కోసం హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రి కి పంపనైనది.

## కారం సంతు మృతదేహానికి నివాళులర్పించిన ఎంపీటీసీ డాక్టర్ సత్యం...



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, జనవరి03(అక్షరంన్యూస్):** మండలంలో తో గ్గూడెం పంచాయతీ తోగ్గూడెం గ్రామానికి చెందిన కారం రాజు కుమారుడు కారం సంతు (28) అనారోగ్యం తో మరణించారు.విషయం తెలుసుకున్న ఎంపీటీసీ చింతపంటి సత్యం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గారి ఆదేశాలతో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.మృతదేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.నిరుపేద కుటుంబం కావడం తో దహన సంస్కారాలకు తన వంతు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కల్తీ లక్ష్మయ్య, సుమన్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ముద్రించిన పాకెట్ కేలండర్ ఆవిష్కరణ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ జనవరి 3/ అక్షరం లీగల్ :** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ముద్రించిన పాకెట్ కేలండర్ ను బుధవారం ఆవిష్కరించి న్యాయవాదులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, సీనియర్ న్యాయవాదులు వీ. సురేష్ బాబు, ఆర్. వెంకట రత్నం, కటకం పుల్లయ్య, వై.ఉదయ భాస్కర్, వీ. పురుషోత్తం రావు, వై. బాబు రావు, జీవికే మనోహర్, జలసూత్రం శివరామ్ ప్రసాద్, అనుబ్రోలు రాంప్రసాద్ రావు, ఐలు జిల్లా నాయకులు కిలారు పురుషోత్తం రావు, గడదేసి కాంతయ్య,ఆరకాల రవి కుమార్, పిట్టల రామా రావు, దేవదాస్, అంబటి రమేష్, నర్సింహాచారి, తెల్లబోయిన రమేష్,ఐ. రవి, శివకుమార్ పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్యకి సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 03 అక్షరం న్యూస్:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన 194వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో భాగంగా వివిధ సేవారంగంలో సేవలందించిన మహిళలను సన్మానించడం జరిగింది . దానిలో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం , కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య ని తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ యొక్క సన్మానం మరింత బాధ్యతను సమాజం పట్ల సేవా భావాన్ని మరింత పెంచిందని నాకు సహకరించిన బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగే శ్రీనివాస్ గౌడ్, లైన్స్ క్లబ్ సెంటినరీకాలనీ టీం కి మరియు మాకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉండి ప్రోత్సహించిన సర్పంచ్ గంట పద్మా వెంకట రమణారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు నన్ను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తున్న మీ అందరికీ రుణపడి ఉంటారని డాక్టర్ శరణ్య తెలిపారు.

## కాంగ్రెస్ హయాంలో ఉద్యమకారులకు సమన్యాయం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 03 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించిందని తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు . బుధవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారంటీలలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు ఉద్యమకారులను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించటంలో భాగంగా ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో కూడా ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రమనే నమ్ముకున్న ప్రతివారికీ కనీస వేతనం అమలు చేయాలి :

– సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ పిలుపు....




భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 3/అక్షరం న్యూస్ :

రెక్కల కష్టం పై ఆధారపడి శ్రమ చేస్తున్న ప్రతివారికి కనీస వేతనాలు అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికుల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కనీస వేతనం అమలు చేసెల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రతి కార్మికుడికి 26 వేల వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాటి సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాల నుంచి వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ యజమానుల దృష్టికి తీసుకెళ్ళాలి అని, వేతనాల విషయాలు చర్చ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కార్మికులకి 6000, 8000 ,10,000 రూపాయలు లోపే నెలసరి వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతంతో కుటుంబాలను ఎలా పోషిస్తారనీ, ప్రభుత్వం అర్థం చేసుకొని కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, చర్యలు తీసుకోవాలని ఏజే రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కోశాధికారి జీ.పద్మ, డి వీరన్న, భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్త్రీ జీవితానికి వెలుగునిచ్చిన మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

లి-బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 3 అక్షరం న్యూస్బీ

భారత దేశ తోలి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే గారి 194వ జయంతి వేడుకలు పెద్దపల్లి పట్టణ%శీ%లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లలు ఈ సమాజంలో ఇంతటి వివేకమైన జీవితాలు గడుపుతున్నారు అంటే దానికి కారణం ఈ మాతృమూర్తి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు, మహనీయులైన మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే గారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ మొలుమురి చంద్రశేఖర్, జిల్లా మహిళ కన్వీనర్ పూరేళ్ల స్వప్న గౌడ్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నల్లగోపాల్ యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,అసెంబ్లీ మహిళా కన్వీనర్ అముదల అరుణ జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, మండల నాయకులు బోయ సాది, బీరం రవి, పల్లే ప్రశాంత్, సాతూరి రాజేశం, గాజుల రమేష్, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ టి పి సి హరిహర అయ్యప్ప ఆలయంలో మండప నిర్మాణానికి భూమి పూజ చేసిన ఈ డి

జ్యోతి నగర్ జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ లోని హరిహర ఆలయంలో గల అయ్యప్ప స్వామి టెంపుల్ లో కొత్త మండప నిర్మాణానికి బుధవారం రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు భూమి పూజ నిర్వహించారు ఆలయ పూజారులు వామన శర్మ శ్రీకాంత్ శర్మ పూర్ణకుంభ స్వాగతం తో ఈడికి ఇతర జనరల్ మేనేజర్లకు ఆహ్వానం పలికారు అనంతరం ఈడి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిహర దేవాలయ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఏకే దేశాయ్ ఈజీఎంహెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ గుర్తింపు యూనియన్ ఐ ఎన్ టి సి జనరల్ సెక్రెటరీ బండారి కనకయ్య కాళేశ్వర టెంపుల్ ధర్మకర్త ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ కార్పొరేటర్ కొలిపాక సుజాత అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు చంద్రశేఖర్ గిరి సంపత్ రావు జనగామ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఏప్రిల్ లోగా ఆ మండపం నిర్మాణం పూర్తి కావాలని అయ్యప్ప భక్తులు కోరగా తన వంతు సహకరిస్తానని ఈడీ హామీ ఇచ్చారు.



అయోధ్య నుండి వచ్చిన తలంబ్రాలకు ప్రత్యేక పూజలు


జ్యోతి నగర్ జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అయోధ్య రామాలయం నుండి వచ్చిన తలంబ్రాలను ఎన్టిపిసి పెర్మ నెట్ టౌన్ షిప్ లో శోభాయాత్రతో తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం స్థానిక పర్మనెంట్ టౌన్షిప్ గేట్ లో తలంబ్రాలకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు పూజారులు రాంపల్లి వామన శర్మ రుద్రపట్ల శ్రీకాంత్ శర్మ. భక్తిశ్రద్ధలతో శోభాయాత్రతో తలంబ్రాలను తీసుకువెళ్లి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలిపాక సుజాత బి ఎం ఎస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,రాజు, సతీష్ ఐ ఎన్ టి సి నాయకుడు కొలిపాక మల్లయ్య తో పాటు కాలనీకి చెందిన మహిళలు భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు. తలంబ్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తామని ఆలయ పూజారులు వివరించారు .

# స్త్రీల విద్యాభివృద్ధికి సావిత్రి భాయి పూలే చేసిన కృషి అమోఘం...!

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 03 (అక్షరం న్యూస్):** స్త్రీల విద్యాభివృద్ధికి సావిత్రి భాయి పూలే చేసిన కృషి అమోఘం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని 19 వార్డులో ఘనంగా నిర్వహించారు..సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ప్రభుత్వ విప్ పూలమాలలు వేసి నివాలులు అర్పించారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మన దేశంలో మ్నెట్టమ్నెదటి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని,రచయిత్రి అని అన్నారు..ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని,పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి అమోఘం అని అన్నారు..తొలితరం మహిళా ఉద్యమకారిణి అని ఆమె య్నెక్క ఉద్యమ స్ఫూర్తి పోరాట పటిమ ఎప్పటికి మనందరికి ఆదర్శమే అని అన్నారు.




# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సన్మానించిన ఓయూ నేతలు





**- పాదయాత్ర చిత్రపటాలను బహూకరించిన లోకేష్ యాదవ్..**

**- సచివాలయంలో కేక్ కట్ చేసిన భట్టి విక్రమార్క..**

**ఖమ్మం/తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్):** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను రాష్ట్ర సచివాలయంలో టిపిసిసి అధికార ప్రతినిధి ఓయూ జేఏసీ చైర్మన్ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరము పురస్కరించుకొని భట్టి విక్రమార్కతో విద్యార్థి నాయకులు కేక్ కట్ చేయించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సీఎల్పీ నేతగా పాదయాత్ర చేసినటువంటి ఫోటోలను టీపీసీసీ అధికార ప్రతినిధి ఓయూ జేఏసీ చైర్మన్ లోకేష్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా బహుకరించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి బస్సుల్లో బయలుదేరి నిరుద్యోగ విద్యార్థి నాయకులు సచివాలయానికి చేరుకొని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీలకు 60 శాతం అవకాశాలు కల్పిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అన్యాయాలను ఎండగడుతూ మల్లు భట్టి విక్రమార్క 1365 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల్లో చైతన్యం తెచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించారు. అందుకుగాను బుధవారం సచివాలయంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను సన్మానించినామని తెలియజేశారు.


# నేడు కొత్తకొండ జాతరపై విస్తృతస్థాయి సమావేశం

**- హాజరుకానున్న మంత్రి పొన్నం**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 3(అక్షర న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో బ్రహ్మో త్సవాల ఏర్పాట్లపై నేడు అన్ని శాఖల అధికారులతో విస్తృతస్థాయి సమీక్ష సమావేశం హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణ అధికారి పి.కిషన్ రావు తెలిపారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ, రోడ్లు భవనాలు, విద్యుత్, జిల్లా అగ్నిమాపక అధికారి, పౌర సంబంధాల శాఖ, ఆర్డీఓ, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీ రాజ్, జిల్లా టూరిజం అధికారి, గ్రామీణ నీటి పారుదల శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎండోమెంట్ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. మండల తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి సమన్వయంతో జాతర విజయవంతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు జాతర ఏర్పాట్లు







## ఆదర్శ నారి సావిత్రిబాయి పూలే..

- కళాశాల ప్రధానాచార్యులు డా. విజయగిరి బిక్షపతి



**హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి 03(అక్షరం న్యూస్ ):** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రోజున సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమ సభాధ్యక్షులు కళాశాల ప్రధానాచార్యులు డా. విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రాకమునపే విద్యా జ్యోతులు వెలిగించిన విదుషి మణి సావిత్రి బాయ్ పూలే అన్నారు. నిరక్షరాసులైన ఎంతోమంది మహిళలకు అనాధలకు అండగా ఉండి పాఠశాలలు, వసతి గృహాలు స్థాపించిన మహనీయురాలు అన్నారు. సమాజ సేవలో తన జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ నారీ సావిత్రిబాయి పూలే జీవితంఅందరికీ ఆదర్శమని కొనియాడారు. మహిళా సాధికారత విభాగం నిర్వాహకురాలు డా. బి. రేణుక మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పుట్టినరోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మహిళలందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జే. వి రాజిరెడ్డి, సీనియర్ అధ్యాపకురాలు ఇ.కోమల. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బి. వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పి. పద్మ, రాజ్యలక్ష్మి, జ్యోత్స్న,సుమలత, గ్లోరీ, శ్రీనివాస్, రమేష్, సదానందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దొరల పాలన అంతమై - ప్రజా పాలన మొదలైంది

- ప్రజల గుమ్మం ముందుకే పథకాలు ఎమ్మెల్యే దొంతి





**వరంగల్ జిల్లా/ఖానాపూర్ మండలం/ జనవరి 3 అక్షరం న్యూస్:** మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని అభయహస్తం దరఖాస్తు ఫాములను స్వీకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- తెలంగాణ ప్రజలు కోరిన కోరికలన్నీ పూర్తి చేస్తాం
- ఇప్పటికే రెండు గ్యారంటీలను ప్రజల్లోకి వెళ్ళాయి
- కింది స్థాయి ఉన్నటువంటి పేదలకు ప్రభుత్వ పథకాలు అందలానేదే ప్రభుత్వ తాపత్రయం
- గత పదేళ్లుగా స్వరాష్ట్రంలో ప్రజల కలలు కల్లలైపోయినయి
- చిత్తశుద్ధితో పనిచేయడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది
- ప్రజలు ఇబ్బంది పడొద్దు అనే గ్రామాల్లోకి ప్రజాపాలనను తీసుకువచ్చా%శీ% అని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమానికి మంచి స్పందన : తాసిల్దార్ యాకన్న



**ఓదెల/పెద్దపల్లి జనవరి 03(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని నాంసాని పల్లి గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన తాసిల్దార్ బి యాకన్న కాంగ్రెస్ పార్టీ అభయా 6 గ్యారంటీల సంక్షేమ పథకాల దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభయాస్తాం 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడం కోసం ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజా పాలన కార్యక్రమానికి మంచి స్పందన ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతగంటి రమా రాజు ఎంపీపీ రేణుకాదేవి ఆర్ ఐ రాజేందర్ జిల్లా ఆర్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో జి సత్తయ్య వెంకటేశ్వర్లు తోపాటు వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## ప్రజాపాలన వార్డు సభలలో
## 25 వేలకు పైగా అభయా హస్తం దరఖాస్తులు

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 3/అక్షరం న్యూస్:** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో బుధవారం ఉదయం 33,34,35,36 డివిజన్లలో,మధ్యాహ్నం 37,39,40 డివిజన్ లలో ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించనున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ తెలిపారు. 0పరిపాలనా కారణాల వలన బుధవారం నిర్వహించవలసియున్న 38 వ డివిజన్ వార్డు సభను శుక్రవారం అనగా ఐదవ తేదీ ఉదయం నిర్వహించనునున్నట్లు ఆయన తెలిపారు. కాగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మంగళవారం వరకు 25 వేలకు పైగా అభయ హస్తం ధరఖాస్తులు వచ్చాయి. మంగళవారం 25,26, 27,28,30,31,32 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సభల్లో రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్,మున్సిపల్ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ ,డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి



- రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్.
- మేయర్,డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మాణం ఉండబోదనీ కార్పోరేటర్ల ఏకగ్రీవ తీర్మాణం.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 3/అక్షరం న్యూస్:** బీ.ఆర్.ఎస్ పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండాలనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మేయర్,డిప్యూటీ మేయర్ల అవిశ్వాస తీర్మాణం పెడుతున్నారని సోషల్ మీడియాలో వస్తున్న నేపధ్యం లో బుధవారం రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కార్పోరేటర్లతో సమావేశం నిర్వహించారు బీ.ఆర్.ఎస్ పార్టీ అదిష్టానం నిర్ణయానికి కార్పోరేటర్లు అంతా కట్టుబడి ఉండాలనీ ఆవిశ్వాసం ఆలోచన తీసుకున్నరావద్దని తెలిపారు. పార్టీ అధిష్టాన నిర్ణయానికే కట్టుబడి ఉంటామని కార్పోరేటర్లు ఏకగ్రీవ తీర్మానం చేసారు.

# అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు కేంద్రాలు..

- తల్లాడలో పెద్దఎత్తున పత్తి కొనుగోలు దందా..
- ప్రభుత్వ ఆదాయానికి గండి..
- నిద్రమత్తు వీడని అధికారులు..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుండా ఖమ్మంజిల్లా తల్లాడలో పెద్ద ఎత్తున పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆ కొనుగోలు కేంద్రాల వద్ద దళారుల దందా కొనసాగుతుంది. ప్రభుత్వ ఆదాయానికి మార్కెట్ శాఖకు రావలసిన లక్షలాది రూపాయల ఆదాయం కోల్పోతుంది. వైరా వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న తల్లాడలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా అనుమతులు తీసుకోకుండా సుమారు 20 చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నారు.

ఈ పత్తి కొనుగోలు కేంద్రాలకు అనుమతులు లేకుండా కొనసాగుతున్న అధికార యంత్రాంగం ఎవరు పట్టించుకోవడం లేదు. ఎందుకంటే తల్లాడలో ఏర్పాటుచేసిన అనాధరైజుడ్ పత్తి కొనుగోలు కేంద్రాల నిర్వకులకు వ్యవసాయ మార్కెట్ అధికారులకు మధ్య ఉన్న రహస్య ఒప్పందమే కారణంగా తెలుస్తోంది. అనాధరేజుడ్ మార్కెట్ పత్తి కొనుగోలు కేంద్రాలపై తనిఖీలు నిర్వహించవలసిన అధికార యంత్రాంగం కనుచూపుమేరకు కూడా కనిపించడం లేదు. పర్యవేక్షించవలసిన మార్కెట్ అధికారులు వారు తల్లాడలో దాగుతున్న అక్రమ పత్తి వ్యాపారం కొనుగోళ్ల వైపు కూడా కనిపించరు. ఎందుకంటే ఇది ఒక పక్క ప్రణాళిక సిస్టంతో వ్యాపారులకు, అధికారులకు మధ్య జరుగుతున్న రహస్య ఒప్పంద పత్తి కొనుగోలు వ్యాపారాలు. తనిఖీలు చేయవలసిన జిల్లా అధికారులు నామమాత్రంగా వచ్చి పోయినము అనే ధోరణినీ అవలంబిస్తున్నారు. ఎవరైనా గట్టిగా నిలదీస్తే మేము వచ్చాము, ఆ కొనుగోలు కేంద్రాలను చూశాము, మీపై కేసులు నమోదు చేస్తామని చెప్పి వెళ్ళిపోతున్నారు తప్ప ప్రభుత్వం ఆదాయాన్ని పెంచాలని ఆలోచన అధికారులకు లేదు. అసలు అనుమతులు తీసుకోకుండా ఇంత పెద్ద ఎత్తున పత్తి కొనుగోలు కేంద్రాలు తల్లాడలో కొనసాగుతుంటే పర్యవేక్షించవలసిన అధికారులు ఎందుకు అటు వైపు గుట్టు చప్పుడు కాకుండా ఉంటున్నరో ప్రశ్నార్ధకంగా మారింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అనుమతులు లేకుండా చేస్తున్న పత్తి వ్యాపారాలపై చర్యలు తీసుకొని వ్యవసాయ మార్కెట్ కి వచ్చే ఆదాయాన్ని పెంచాలని ప్రజలు కోరుకుంటున్నారు.





# ఘనంగా సావిత్రి భాయి పూలే 193 జయంతి వేడుకలు



**జఫర్ గడ్, జనవరి03, అక్షరంన్యూస్ :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా అధ్యక్షులు గోపాల్ దాస్ ఉపేందర్ ఆధ్వర్యంలో చదువుల తల్లి స్త్రీ జాతి విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త ,త్యాగశీలి సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోపాల్ దాస్ ఉపేందర్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే త్యాగాలను స్మరించుకుంటూ పురుషులతో సమానంగా స్త్రీలు చదువుకోవాలని అంటరానితనం పోవాలని అందరికి విద్య కావాలని కోరుతూ పాఠశాలలు స్థాపించి స్త్రీల కు చదువు చెప్పటంలో ముందు వరుసలో నిలిచారు. చదువే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని తాను విద్య నేర్చుకొని ఉపాధ్యాయురాలు గా మారి చదువు చెప్పిన మహనీ యురాలు తన భర్త అయినా మాహాత్మా జ్యోతి రావు పూలే తో కలిసి సామాజిక సమానత్వం కోసం పోరాడిన త్యాగశీలి సావిత్రి భాయి పూలే అని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయే అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. అదే విధంగా సావిత్రి భాయి పూలే జన్మదిన రోజు అయినా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. సావిత్రి భాయి పూలే జయంతి వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ ప్రశాంత్,లెక్చరర్ కేమిడి శ్రీశైలం,మేడ మధు , రాష్ట్ర ఉత్తమ రైతు నాగరాజు,మరాటి సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర జ్యోతి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షర0న్యూస్ ) జనవరి 3 :** సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వెల్ది సర్పంచ్ కొయ్యడ మల్లేష్ అన్నారు. బుధవారం మండలంలోని వెల్ది గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ కొయ్యడ మల్లేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సమాజంలో అసమానతలు కొనసాగుతున్న సమయంలో ఉన్నత విద్యను అభ్యసించి మొట్టమొదటి ఉపాధ్యాయు రాలిగా సావిత్రిబాయి పూలే పేరుగాంచింది అని అన్నారు. సమాజంలో మహిళల పట్ల ఉన్న అసమానతలు పోగొట్టడానికి సమాజంలో ఎన్ని అవమానాలు, అవాంతరాలు సృష్టించిన లెక్క చేయక మహిళలకు విద్యను అందించిన ధీర వనిత అని కొనియాడారు. మహిళలు ప్రతి విషయంలో సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి బాబు,ఎమ్మెస్పీ నాయ కులు దర్శనాల రవి, రంగు శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు..




**ఖమ్మం /తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి కృషితో తల్లాడ మేజర్ పంచాయతీని అభివృద్ధి చేస్తానని తెలిపారు. దయానంద్ ఇలాంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డీ కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి మూకర ప్రసాద్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, పోట్టేటి బ్రహ్మరెడ్డి, మొక్క బసవయ్య, అనుమోలు కృష్ణ, అప్పారావు, వెమిశెట్టి నాగన్న, బొడ్డు రామ్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం




**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జనవరి 3 అక్షరం న్యూస్:** డివిజన్ లోని పలు గ్రామాలలో 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తూ సంతకం చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అణగారిన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉందని నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మండలం ఇటుకలపల్లి, ఆకులతండ,గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్శించారు. దరఖాస్తుల స్వీకరణలో భాగంగా ప్రజలకు అందిస్తున్న సేవలను ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారంటీలలో రెండు హామీలైన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఫ్రీ బస్సు సౌకర్యం 10 లక్షల వరకు ఆయన ఆరోగ్యశ్రీ ఉచిత సేవలు పథకం అమలు చేయడం జరిగిందని అన్నారు. ఆరు గ్యారంటీలలో మిగిలినవి అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ప్రాథమికంగా సమాచారాన్ని అధికారులు స్వీకరించడం జరుగుతుందని అంచలంచలుగా 100 రోజులలో ప్రారంభించి అమలు చేసి తీరుతామని అన్నారు. కొందరు రాజకీయ ఆలోచనతో ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రజలను అపోహలకు గురిచేస్తున్నారని అన్నారు 200 యూనిట్లు లోపు కరెంటు వాడుకున్న వినియోగదారులకు ఉచిత కరెంటు పథకం అమలు చేస్తామని దళిత గిరిజన వాడలలో కరెంటు మీటర్లు లేవని ఆందోళన చెందవద్దని అవసరమైతే మీటర్లు ఇప్పించి ఉచిత కరెంటు పథకం అమలు చేసి తీరుతామని అర్హులు ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎవరు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రజలను కోరారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభలలో పాల్గొననున్న కొత్తగూడెం కవి రాజేష్



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జనవరి 3/అక్షరం న్యూస్ :** జనవరి 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ నిర్వహణలో జరుగనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలలో గజల్ కవిగా, నిర్వాహకునిగా కొత్తగూడెంకు చెందిన కవి రాజేష్ తెలుగు మహాసభలలో భాగంగా వేయి కవితల నీరాజనం, కవి సమ్మేళనం, కథా పఠనం కార్యక్రమాలలో రాజేష్ పాల్గొననున్నారు. మహాసభలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గజల్ కవి సమ్మేళనంలో రాజేష్ పాల్గొని తన గజల్ ని వినిపించనున్నారు. రాజేష్ గజల్ రచనతో పాటుగా సామాజిక అంశాలపై, చైతన్య గీతాలు రచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సంద్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అప్పటి కలెక్టర్ అనుదీప్ సారథ్యంలో జరిగిన కవి సమ్మేళనంలో రాజేష్ కవితా గానంతో ప్రతిభను చాటి ఉత్తమ కవిగా ఎన్నికై ప్రశంసలు పొందారు. రాజేష్ అధ్వర్యంలో అనేకమంది ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు పేర్లను నమోదు చేసుకొని, వారి యొక్క తెలుగు లో ఉన్న నైపుణ్యాన్ని, తెలుగు ప్రజలు అందించేందుకు అంతర్జాతీయ వేదికలో పాల్గొననున్నారు .

అనేక మంది యువ వర్థమాన కవులకు తర్ఫీదు ఇచ్చి, ప్రోత్సహించి అనేక కవిసమ్మెల్లానాల్లో పాల్గొనేలా చేశారు. సాహిత్య రచనలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని నేడు అంతర్జాతీయ తెలుగు మహాసభలలో పాల్గొనబోతున్న రాజేష్ ను జిల్లా కవులు, కళాకారులు కొత్తపల్లి శేష,తూముల శ్రీనివాస్, నాగులపల్లి కృష్ణ, తాతోలు దుర్గాచారి, కనకదుర్గ, కాంపల్లి బాలు తదితరులు అభినందించారు.

# ప్రజా పాలన కార్యక్రమం లో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**నల్గొండ /అడవిదేవులపల్లి/ జనవరి 3/ అక్షరం టౌన్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామంలో నిర్వహించినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల కు ప్రతి ఒక్కరు దరఖాస్తులు పెట్టుకోవాలని అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు రాజీవ్ ఆరోగ్య శ్రీ పది లక్షల రూపాయలకు పెంపు వంటి రెండు గ్యారెంటీలను అమలు చేసిందని అన్నారు ఈ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా మరిన్ని గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రజల వద్దకు పాలన తీసుకొని రావడం జరిగిందని కావున అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు ఈ ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతుందని ఎవరైనా ఆరో తేదీలోపు దరఖాస్తులు చేసుకోలేని వారు కూడా నిరుత్సాహ పడకండి ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు ఈ కార్యక్రమంలో నల్గొండ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్ మండల ఎంపీపీ నందిని గ్రామ సర్పంచ్ చల్ల అంజిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అల్లం నాగరాజు కాంగ్రెస్ నాయకులు కొండా లక్ష్మణ్ గౌడ్, గుంజ రామయ్య హనుమరెడ్డి ఉప సర్పంచ్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 03(అక్షరం న్యూస్)** ఓదెల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖకు చెందిన కాలేశ్వరం జోనల్ ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా జడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలకు చెందిన బండి శోభారాణి తాళ్లపల్లి శారద లను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు ఓదెల మండలానికి చెందిన వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయునిలైన టి లక్ష్మి సిఆర్పి రజిత వివేక స్వప్న లను సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని జడ్.పి.హెచ్.ఎస్ ఓదెల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి పద్మ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు సన్మాన గ్రహీతలను అభినందించారు.

## సావిత్రిబాయి పూలే జయంతి రోజున నివాళులర్పించిన .. డాక్టర్ లోకేష్ యాదవ్



**ఖమ్మం/ తల్లాడ జనవరి 3 (అక్షరంన్యూస్):** బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని టిపిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ.. పూలే, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యతతో పాటు 60 శాతం ఉన్న బీసీలకు అధిక ప్రాధాన్యత దక్కుతుందని, సామాజిక న్యాయం అమలుపరుస్తామని వెల్లడించారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పెండింగ్ ట్రాఫిక్ చాలన్ల చెల్లింపు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- వికారాబాద్ పట్టణ సిఐ టంగుటూరు శ్రీనివాస్.
- గడువు తీరిన తర్వాత పెండింగ్ చాలాన్లో ఉంటే వాహనాలను సీజ్ చేస్తాం



**వికారాబాద్, జనవరి 03, అక్షరం న్యూస్ :** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపు రాయితీలను వికారాబాద్ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ టంగుటూరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ పోలీసు వారు ట్రాఫిక్ చలాన్లు కట్టించడం కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ద్విచక్ర వాహనాలకు,ఆటోలకు 80% రాయితీ,ఆర్టీసీ బస్సులకు90%రాయితీ హెవీ వాహనాలకు60% రాయితీ ప్రకటించడం జరిగిందని వికారాబాద్ పోలీసులు నిర్వహించే స్పెషల్ డ్రైవ్ లో వాహనాలపై గల పెండింగ్ చలాన్లు కట్టి క్లియర్ చేసుకోగలరని కొద్ది రోజులు వరకు మాత్రమే ఉండే ఈ అవకాశాన్ని వికారాబాద్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని చలాన్లపై ఇచ్చిన రాయితీల కాలం ముగిసిన తర్వాత వాహనాలపై పెండింగ్ చలాన్లు ఉంటే ఆ వాహనాలను సీజ్ చేయబడునని వికారాబాద్ సీఐ టంగుటూరి శ్రీనువాస్ తెలిపారు.

## రుద్రంపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

- సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎన్టీయూసి నాయకులు ఎం.డి.రజాక్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.03/ అక్షరం న్యూస్:** ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించాల ఐఎన్టీయూసి నాయకులు ఎం.డి.రజాక్ ఆకాంక్షించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రుద్రంపూర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం బాలాజీ అధ్యక్షతన జరిగిన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎన్టీయూసి నాయకులు ఎం.డి.రజాక్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు విలువలను పూలే చేసిన కృషిని గుర్తు చేశారు. అనంతరం రజాక్ మెమోరియల్ స్వచ్ఛంద సేవా సంస్థ రజాక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో విద్యార్థులకు అందించిన నూతన టై, బెల్ట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంస్థ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య , స్కూల్ ఉపాధ్యాయురాలు లక్ష్మి , రాధా ఆండాలు, శ్రీదేవి, కృష్ణవేణి, చంద్రకళ ,పిడి నాగేశ్వరరావు, గణేష్, సురేష్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 3/అక్ష రం న్యూస్:** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో ని రెండవ వార్డ్ లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికా రులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీక రించగా ఈరోజు వరకు మొత్తం 260 దర ఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ అధికారు లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచిర్యాల విద్యాసా గర్ మున్సిపల్ వార్డ్ అధికారి కాశీరాం బి ఎల్ ఒ రేఖ అంగన్వాడి టీచర్ నుస్రత్ ఆశ వర్కర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు

## రామగుండం సిపి గా ఎల్ ఎస్ చౌహాన్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 3/అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ గా ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్ నియమితులయ్యారు. జోగులాంబ జిల్లా సిపిగా పనిచేసిన ఎల్ ఏ ఎస్ చౌహాన్ రామగుండం సిపిగా నియామకం కాగా రామగుండం సిపి రేమా రాజేశ్వరి ఐపీఎస్ బదిలీ అయ్యారు.